శ్రీమతే రామానుజాయ నమః



శ్రీకుమారవరదాచార్యస్వామివారు అనుగ్రహించిన

పిళ్ళై అన్దాది

-ఆచార్యవరివస్యావ్యాఖ్యానము

వ్యాఖ్యాత

పండితరత్న, వేదాన్తవాచస్పతి

ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఏ. శింగరాచార్యులుగారు

ఉ.వే. శ్రీమాన్ శోళ్ళవరమ్ సుందరాచార్యస్వామివారి

పవిత్రస్మృతిజ్ఞాపిక

2010

పిళ్ళై అన్దాది - ఆచార్యవరివస్యావ్యాఖ్యానము

పండితరత్న, వేదాన్తవాచస్పతి
ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఏ. శంగరాచార్యులుగారు

ప్రథమ ముద్రణ : ఏప్రిల్ 2010
ప్రతులు : 500
సందర్భం : ఉభయవేదాంత పండితసభలు
వేదిక : శ్రీభాష్యకారభవనం, నరసాపురం
వెల : రూ.20/-
అన్నిహక్కులు : వ్యాఖ్యాతవే.
ముఖచిత్రం : శ్రీవేదాంతదేశికులు, తిరుపతి

ఈ గ్రంథం ఉ.వే. శ్రీమాన్ శోభవరమ్ సుందరాచార్యస్వామివారి పవిత్రస్మృతిజ్ఞాపికగా వారి కుమారుడు ఉ.వే. శ్రీమాన్ మురళి స్వామివారిచే భక్తిపూర్వకంగా ముద్రింపబడినది.

ప్రతులకు : శ్రీమాన్ ఎస్. మురళి
9-5-21/2, కేశవరాజా టవర్స్
పిఠాపురంకాలనీ, విశాఖపట్టణం-530003
ఫోన్ : 92906 90691

డి.టి.పి. : ప్రశాంతి, జయలక్ష్మి, చంద్రశేఖర్, తిరుపతి.

ప్రింటింగ్ : సి.ఎన్. ప్రింటర్స్, ప్రకాశంరోడ్
తిరుపతి.

విన్నపం

సర్వతంత్రస్వతంత్రోఽయం కవితార్కికకేసరీ ।
వేదాంతదేశికః శ్రీమాన్ జయతాత్ జయతాత్తరామ్ ॥

శ్రీవైష్ణవాచార్యపరంపరలో భగవద్రామానుజుల అనంతరం సంప్రదాయ ప్రచారాన్ని పలు రీతులలో నిర్వహించి, శతాధిక సంవత్సరాలు జీవించి, శతాధిక గ్రంథకర్తలుగా పేరు పొంది, సర్వతంత్రస్వతంత్రులుగా కీర్తింపబడే మహనీయులు శ్రీవేదాంతదేశికులు. వీరు క్రీ.శ.1269వ సం. కన్యామాసం శ్రవణనక్షత్రంలో శ్రీవేంకటేశ్వరుని ఘంటయొక్క అంశతో అవతరించారు. వీరి తల్లిదండ్రులు అనంతసూరి – తోతారాంబలు. చిన్నతనంలోనే పితృవియోగాన్ని పొందిన దేశికులను వారి మేనమామ కిడాంబి రామానుజాచార్యస్వామివారు (అప్పుళ్ళార్) చేరదీసి పెంచి పెద్దజేసి, శాస్త్రాభ్యాసాన్ని చేయించారు. ఏకసంథాగ్రాహులై, అసాధారణ ప్రతిభాపాటవాలను కల దేశికులు ఇరవై సంవత్సరాలు నిండే సమయానికే అన్ని శాస్త్రాలలోను అఖండ పాండితీమండితులయ్యారు – అనే విషయాన్ని **"వింశత్యబ్దే విశ్రుతనానావిద్యః"** అనే వీరి సూక్తి తెలుపుతున్నది. దేశికులు తిరువహీంద్రపురంలో గరుడమంత్రాన్ని భక్తితో జపించి, గరుడుని ప్రత్యక్షం చేసికొని, హయగ్రీవ మంత్రాన్ని ఉపదేశంగా పొందారు. ఆ మంత్రం ద్వారా హయగ్రీవుని భక్తి ప్రపత్తులతో ఆరాధించిన దేశికులకు హయగ్రీవస్వామి ప్రత్యక్షమై, తన అర్చావిగ్రహాన్ని అనుగ్రహించాడు. అందువల్లనే దేశికుల సన్నిధులలో ఇంచు మించుగా అన్నిచోట్ల హయగ్రీవస్వామి అర్చామూర్తి మనకు దర్శనమిస్తుంది. తమ 21వ ఏట శ్రీదేశికులు తిరుమంగై (కనకవల్లి) అనే కన్యకను పరిణయమాడారు. ఈ పుణ్యదంపతులకు 1317వ సంవత్సరంలో కుమారవరదాచార్యులవారనే ఒక పుత్రుడు జన్మించారు. పిళ్ళైఅన్దాదిని అనుగ్రహించిన ఉదారులు వీరే.

శ్రీదేశికులు అనుగ్రహించిన శతాధికగ్రంథాలు అన్నీ ఉద్గ్రంథాలు. ఉపనిషద్వాఙ్మయంలో ఒకటైన ఈశావాస్యోపనిషత్తుపై వ్యాఖ్యను, తత్త్వటీక అనే పేరుతో బ్రహ్మసూత్ర (శ్రీభాష్య) వివరణాన్ని, శ్రీరామానుజులు అనుగ్రహించిన గీతాభాష్యంపై తాత్పర్యచంద్రికా వివరణాన్ని విరచించడంద్వారా వీరు ప్రస్థానత్రయాన్ని వ్యాఖ్యానించిన ఏకైక పూర్వాచార్యులయ్యారు. ఇంచుమించు ముప్పై సంఖ్యలో ఉండే వీరి స్తోత్రాలు అన్నీ

రసపుంజాలు. విశిష్టాద్వైతతత్త్వనిరూపకాలు. రహస్యత్రయసారం, పాదుకాసహస్రం, ద్రవిడోపనిషత్ తాత్పర్యరత్నావళి, తత్త్వముక్తాకలాపం, మణిప్రవాళశైలిలోని పలు కృతులు, సుభాషితనీవి, సంకల్పసూర్యోదయం, యాదవాభ్యుదయం, హంససందేశం– ఒకటేమిటి? –అన్నీ అద్భుతాలే. ఆలోచ నామృతాలే. ప్రపన్నజనజీవాతువులే. ఈ మహాచార్యులు సౌమ్యవర్షం కార్తికమాసం కృత్తికానక్షత్రంలో (క్రీ.శ.1369 సం॥లో) పరమపదించారు. శ్రీవైష్ణవ సంప్రదాయానికి ఈ మహనీయులు చేసిన ఉపకారం మరువలేనిది, బదులు తీర్చుకోలేనిది.

తమకు పితృపాదులైన శ్రీదేశికుల విషయంలో కృతజ్ఞతను ఆవిష్కరిస్తూ కుమార వరదాచార్యస్వామివారు అనుగ్రహించిన లఘు ద్రావిడప్రబంధం **పిళ్ళైఅన్దాది.** ఇది శ్రీదేశికసంప్రదాయంలో నిత్యానుసంధేయమైన ప్రబంధం. దీనికి ద్రావిడంలో ఒకటి, రెండు టీకలు, లఘు వివరణలు ఉన్నా, తెలుగులో వివరణ ఇంతవరకు ముద్రింప బడినట్లు తెలియదు. **కాంచీ మహావిద్వాన్ ప్ర.భ. అణ్ణాస్వామివారి** ద్రావిడవ్యాఖ్యను ఆధారంగా చేసికొని ప్రస్తుత వివరణ విన్నపింపబడింది. ఈ వివరణ **శ్రీమాన్ బి.టి. ఆనందరామాచార్యస్వామివారి** సౌజన్యంతో **"త్రికరణ్మయి"** – మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడింది. ఇపుడు పుస్తకరూపంలో వెలువడుతున్నది.

ఈ సత్కృతిముద్రణకు కావలసిన ఆర్థికసహాయాన్ని అందించినవారు ఉ.వే. **శ్రీమాన్ మురళిస్వామివారు.** వీరు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగరామానుజ జీయర్‌స్వామివారి ఆశ్రమంలో **(ఉపనిషత్ సిద్ధాంతపీఠం, కాకినాడ)** ఉంటూ, వారి కైంకర్యాలలో అన్వయిస్తున్న కృతార్థులు. ఈ ముద్రణను తమ పితృపాదులు, **కీర్తిమూర్తులు, ఉ.వే. శ్రీమాన్ శోళవరమ్ సుందరాచార్యస్వామివారి** పవిత్ర స్మృత్యర్థం చేయడానికి ముందుకు వచ్చిన శ్రీమాన్ మురళిస్వామివారిని హార్దికంగా అభినందిస్తూ, వారు అందించిన ఆర్థిక సాహ్యానికి కార్తజ్ఞ్యవిష్కరణను చేసికొంటున్నాను. **శ్రీరామానుజదర్శన ప్రచారక సభద్వారా** నరసాపురంలో ప్రతి ఏడు మా పితామహపాదులు **మహావిద్వాన్ ఉ.వే. శ్రీమాన్ ఈయుణ్ణి శేషసింగరాచార్యస్వామివారి** తిరునక్షత్రోత్సవ సందర్భంగా మూడునాళ్ళు ఉభయవేదాంత పండితసభలు నిర్వహింపబడుతున్న విషయం సుప్రసిద్ధం. ఈ ఏడు ఏప్రియల్ 29, 30 మే 1వ తేదీలలో జరుగబోయే ఉభయవేదాంతపండిత సభల సందర్భంగా ఈ పవిత్ర గ్రంథాన్ని ముద్రించడానికి **శ్రీమాన్ మురళిస్వామివారు** అంగీకరించడం వారి సౌజన్యానికి చిహ్నం. వీరిని అన్నివిధాలుగా ప్రోత్సహించిన **మిత్రమణి ఉ.వే. శ్రీమాన్ జి.జి.వి.ఆర్. రామానుజాచార్యస్వామి**వారి విషయంలో నేను కృతజ్ఞతాబద్ధుడను.

శ్రీమాన్ సుందరాచార్య స్వామివారు తమిళనాడులోని ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని శోళవరం గ్రామంలో 9-4-23వ తేదీన ఉ.వే. శ్రీమాన్ శోళవరం శ్రీనివాసాచార్య స్వామి, శ్రీమతి కల్యాణి అమ్మాళ్‌కు పుత్రులుగా అవతరించారు. వీరి మాతృమూర్తి జన్మస్థలం ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని పురుశై గ్రామం. వాధూల గోత్రీయులైన శ్రీమాన్ సుందరాచార్యస్వామివారు శ్రీమతి నళినీ అమ్మాళ్‌ను వివాహమాడారు. ఈ పుణ్యదంపతు లకు **శ్రీమాన్ శ్రీధరన్, శ్రీమాన్ మురళి, శ్రీమాన్ బాలాజీ** అనే ముగ్గురు పుత్రులు, **శ్రీమతి శాంతి, శ్రీమతి పద్మావతి, శ్రీమతి రేవతి** అనే పుత్రికలు ముగ్గురు కలిగారు. శ్రీమాన్ సుందరాచార్యస్వామివారు ఎస్.వి. యూనివర్సిటీ, తిరుపతిద్వారా బి.ఏ. (ఫిలాసఫీ) పట్టాన్ని పొంది, M/s. Gannon Dunkerley and Company లో అకౌంటెంట్‌గా కొంతకాలం ఉద్యోగించి, తరువాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక యాజమాన్యంలో అకౌంటెంట్‌గా చెన్నై నగరంలో పనిచేసి పదవీవిరమణను చేశారు. సనాతనవైదికసత్సంప్రదాయ కుటుంబంలో జన్మించి, శుద్ధమైన ఆచార శీలాలకు మాఱు పేరుగా పేరు పొందిన శ్రీమాన్ సుందరాచార్య స్వామివారు బంధువర్గంలోను, మిత్రమండలిలోను సుస్థిరమైన కీర్తి ప్రతిష్ఠలను గడించిన ధన్యజీవి. వారి దివ్యస్మృతిగా వారి ఆరాధ్యదైవమైన శ్రీదేశికుల విషయంలోని ఈ లఘుప్రబంధం వివరణతో ముద్రింపబడడం వారి మనస్సును తప్పక ఆనందింపజేస్తుంది.

ఈ గ్రంథాన్ని డిటిపి చేసి ముద్రణకు సిద్ధం చేయడంలో సహకరించిన **కుమారి ప్రశాంతి, శ్రీమతి జయలక్ష్మి, శ్రీచంద్రశేఖర్**గార్లకు, అందంగా ముద్రణను చేసిన **శ్రీహర్షవర్ధన్‌గారికి** అనేక కృతజ్ఞతలు. నా అజ్ఞాన ప్రమాదాలవల్ల ముద్రణలో చోటుచేసికొన్న దోషాలను క్షమించవలసినదిగా విజ్ఞులైన పాఠకులను అర్థిస్తున్నాను. స్వస్తి.

వాధూలగోత్రాంబుధిరత్నదీపశ్రీసుందరాచార్యబుధాగ్రణీనామ్ ।
స్మృత్యర్థ మేషోఽత్ర విశుద్ధభక్త్యా ప్రకాశ్యతే దేశికవింశకాఖ్యః ॥

ఇట్లు, నివేదించు
భాగవత విధేయుడు
ఈ.ఏ.శింగరాచార్యులు

తిరుపతి
9-4-2010

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీమన్నిగమాత మహాదేశికాయ నమః

శ్రీకుమార వరదాచార్యులవారు అనుగ్రహించిన

పిళ్ళై అన్దాది

"పిళ్ళై అన్దాది" అనే ఈ ప్రబంధం **"శ్రీమల్లక్ష్మణయోగీంద్రసిద్ధాంతవిజయ ధ్వజమ్"** అనే గొప్ప కీర్తిని పొందిన **శ్రీ కుమార వరదాచార్యస్వామివారు** అనుగ్రహించారు. వీరికి నయినారాచార్యులవారనే పేరుకూడా ఉన్నది. **"అఖిలజగన్మాతరమ్ అస్మన్మాతరమ్"** (సమస్తజగత్తుకు తల్లి, మాకు తల్లి) అనే రీతిలో లోకాలకు అన్నిటికీ ఆచార్యులై, విశేషించి తమకు ఆచార్యులై, **"పిత్రే బ్రహ్మోపదేష్ట్రే మే గురవే దైవతాయ చ"** (నాకు మంత్రోపదేశాన్ని చేసిన గురువు, దైవం అయిన తండ్రికోసం) అని, **"యస్మాదేవ మయా సర్వం శాస్త్ర మగ్రాహి నాన్యతః"** (ఎవరివల్ల నేను సకల శాస్త్రాలను గ్రహించానో, ఇంకొకరివల్లకాదో) అని తామే స్వయంగా అనుగ్రహించినట్లుగా తమకు సర్వస్వమై వేంచేసి ఉండే శ్రీమన్నిగమాంతదేశికుల విషయంలో అనుగ్రహించిన స్తుతిరూపమైన ద్రావిడప్రబంధం ఇది. **"ఏత్తి మనత్తెழுల్ ఞానవిళక్కై యిరుళ్ అనైత్తుమ్ మాற்றినవర్క్కారు కైమ్మాఱు మాయనుమ్ కాణకిల్లాన్"** (మనస్సులో వెలిగే జ్ఞానదీపాన్ని వెలిగించి, అంతరతమస్సును అంతటినీ పోగొట్టిన ఆచార్యులకు తగిన ప్రత్యుపకారం ఏదో ఆశ్చర్యచేష్టితుడైన భగవానుడుకూడా కనుగొనలేదు) అని శ్రీ దేశికులు అనుగ్రహించినట్లు ఆచార్యుల విషయంలో శిష్యులు అనురూపంగా చేయగల్గిన ఏ ప్రత్యుపకృతి లేకపోయినా, ఆచార్యానుగ్రహంవల్ల లభించిన ఈ దేహాన్ని, సర్వస్వాన్ని వారి విషయంలో వినియోగించి, **"వర్షబిందో రివాబ్ధౌ సంబంధాత్ స్వాత్మలాభః"** (వర్షపు చినుకు సముద్రంలో పడితే, ఆ సముద్రంలో కల్గిన సంబంధంచేత ఆ వర్షబిందువుకే లాభం) అని భట్టర్ శ్రీరంగరాజస్తవం పూర్వశతకంలో అనుగ్రహించిన రీతిలో ఒక విధంగా సత్తను పొందాలని ప్రయత్నించడం అత్యంతం ఉచితం కనుక, శ్రీమధురకవులు, తిరువరంగత్తముదనార్వంటివారు చూపిన మార్గాన్ని (చరమపర్వనిష్ఠను) అనుసరిస్తూ **"తున్ఱత్త మదురకవి తోన్ఱ క్కాట్టుమ్ తొల్ వழிయే నల్వழிకళ్ తుణివార్కట్కే"** అని దేశికులు వచించిన రీతిని అనుసరిస్తూ ఆచార్యసంస్తుతిని చేయాలని ఉద్యమించి, ఈ మధురలఘు ద్రావిడప్రబంధాన్ని దేశికపుత్రులైన కుమార వరదాచార్యస్వామివారు అనుగ్రహించారు.

శ్రీ వైష్ణవసంప్రదాయంలో రహస్యత్రయాలు మూడు. అవి– తిరుమంత్రం అనబడే అష్టాక్షరి. (దీనికే మంత్రరాజం అని కూడా పేరు). మంత్రరత్నమనబడే ద్వయం ఇంకొక రహస్యం. గీతాసారంగా చెప్పబడే శ్రీకృష్ణచరమశ్లోకం మూడవ రహస్యం. ఈ మూడు రహస్యాలలో ప్రతిపాదింపబడిన అర్థానికి సారభూతమైన అంశం చరమపర్వనిష్ఠ. అంటే, ఆచార్యులే ప్రాప్యప్రాపకాలనే నమ్మికను కల్గి ఉండడం. ఈ నిష్ఠను ప్రకాశింపజేసే **"కణ్ణినుణ్ శిఱుత్తామ్బు"** అనే ప్రబంధాన్ని రచించిన దివ్యసూరి మధురకవులయ్యారు. విశేషమేమంటే, ఈ మూడు రహస్యాలలో ఉండే పదాల సంఖ్యను కూడితే ఇరవై వస్తుంది. తిరుమంత్రంలో మూడు, ద్వయంలో **"షట్పదోఽదయమ్"** అనే రీతిలో ఆఱు, చరమశ్లోకంలో పదకొండు. వీటిని కలిపితే మొత్తం ఇరవై పదాలు. అందువల్ల ఇరవై అనే సంఖ్య చరమపర్వనిష్ఠకు సంకేతం. దీనిని దృష్టిలో పెట్టుకొని, శ్రీవరవరమునులు అనుగ్రహించిన, భగవద్రామానుజుల వైభవాన్ని స్తుతించే కృతి యతిరాజవింశతిని వ్యాఖ్యానిస్తూ వాధూల వీరరాఘవాచార్యస్వామివారు ఇరవై శ్లోకాలలో శ్రీరామానుజులు స్తుతింపబడడానికి కారణం– ఆ సంఖ్య చరమసర్వనిష్ఠకు సంకేతం కావడమే– అని అన్నారు. ప్రస్తుతప్రబంధం పిళ్ళై అన్దాదిలోకూడా ఇరవై పాశురాలు ఉండడం, ఈ ప్రబంధం చరమపర్వనిష్ఠాప్రకాశకం కావడంకూడా గమనించదగ్గ విషయం. ఈ కృతికి చాలాకాలంక్రితం **కాంచీ మహావిద్వాన్ ప్ర.భ. అణ్ణాస్వామివారు రచించిన ద్రావిడవివరణాన్ని** కృతజ్ఞతా పూర్వకంగా అనుసరిస్తూ, అక్కడక్కడ కొన్ని విశేషాలు జోడిస్తూ ప్రస్తుతవ్యాఖ్య వ్రాయబడుతున్నది. సంప్రదాయ సహృదయపాఠకులు సాదరంగా స్వీకరిస్తారని భావిస్తున్నాను.

"పిళ్ళైఅన్దాది" అనే సమస్తపదాన్ని **"పిళ్ళై అన్దాది"** విడదీయాలి. ఇక్కడ **"పిళ్ళై"** అనే పదం **"తూప్పుల్ పిళ్ళై"** అని సంప్రదాయంలో కీర్తింపబడే శ్రీ వేదాంతదేశికులను నిర్దేశిస్తుంది. వారిని స్తుతిస్తూ, **"అన్దాది"** అనే ద్రావిడప్రబంధప్రక్రియావిశేషంలో రచింప బడ్డ ప్రబంధం– అని ఈ సమస్తపదానికి అర్థం. ఈ షష్ఠీసమాసంలో షష్ఠీవిభక్తికి అర్థం విషయతాసంబంధం. **"విష్ణుపురాణం, శడకోపర్ అన్దాది"** అనే ప్రయోగాలలో వలెనే ఇక్కడ కూడా అర్థం చెప్పుకోవాలి. పిళ్ళైను విషయంగా కల అన్దాదిప్రబంధం అని తాత్పర్యం. ఇక, **"పిళ్ళైను గూర్చిన అన్దాది"** అనే విగ్రహవాక్యాన్ని చెప్పినపుడు, ద్వితీయా విభక్తి లోపించిన రూపంగా చెప్పవచ్చు. **(పిళ్ళై అధికృత్య కృతః అన్తాదిప్రబంధః).**

ఇక, **"అంతాది"** అంటే– అంతాన్ని ఆదిగా కల్గినది. ఇది సంస్కృత బహువ్రీహి సమాసం. **"అన్త+అది"–** అనే పదాల కలయికవల్ల సవర్ణదీర్ఘసంధి వచ్చింది. ఇదే ద్రావిడంలో **"అన్దాది"** అయింది. అన్దాది అనేది– ముందు పాశురంలో చివర ఉండే అక్షరం కాని, పదం కాని, పాదం కాని, గణం కాని తరువాతి పాశురం ఆరంభంలో వచ్చే రీతిలో కూర్చి రచింపబడ్డ ప్రబంధం. ఈ రీతిలో రచింపబడ్డ పాశురాలలో చివరి పాశురంలోని చివరిపదం మళ్ళీ తిరిగి మొదటి పాశురంలోని మొదటిపదంగా ఉంటే, దానికి **"మండల అన్దాది"** అని పేరు. ఈ అన్దాదిప్రబంధం 96 విధాలైన ద్రావిడప్రబంధ ప్రక్రియలలో ఒకటి. అన్దాదిప్రబంధాన్ని వెణ్బా ఛందస్సులో కాని, కట్టళైక్క లిత్తుఱై ఛందస్సులో కాని రచించడం అలవాటు. ప్రస్తుత అన్దాది ప్రబంధం ఇరవై కట్టళై క్కలిత్తుఱై వృత్తాలతో రచింపబడింది. తిరువాయ్‌మొళి, తిరువిత్తమ్, ముదలాళ్వార్ల అన్దాది ప్రబంధాలు – అన్నీ మండల అన్దాది ప్రబంధాలే.

తనియన్

శీరార్ తూప్పుల్ పిళ్ళై యన్దాది యెన్ఱు శెళ్ళుమ్ తమిళ్ళాల్
నేరాక వేదాన్త దేశికర్ తాళిణై క్కీళ్ళ్ మొళిన్దాన్
ఏరార్ మఱైప్పొరుళెల్లామ్ ఎడుత్తు ఇవ్వులకుయవే
శీరాకియ వరదారియన్ పాదమ్ తుణై నమక్కే

పిళ్ళైయన్దాది

1. **మామలర్ మన్నియ మఱై మకిళ్న్దుఱై మార్బినన్ తాళ్**
తూ మలర్ శూడియ తొల్లరుళ్ మాఱన్ తుణై యడిక్కీళ్ళ్
వాళ్వై యుకక్కుమ్ ఇరామానుశముని వణ్మై పోన్ఱ్రుమ్
శీర్మైయన్ ఎఱ్ఱళ్ తూప్పుల్ పిళ్ళై పాదమ్ ఎన్ శెన్నియదే

2. **శెన్ని వణఙ్గ చ్చిఱు పని శోర ఎన్ కణ్ణిణైకళ్**
వెన్నరకఙ్గళుమ్ వీయ వియన్ కతి యిన్ఱ మేవ
త్తున్ను పుకళ్ళూవై త్తూప్పుల్ తురన్తరన్ తూమలర్త్తాళ్
మన్నియనాళ్‌కళు మాకుఞ్జొల్? మా నీలత్తీర్! నమక్కే

3. **మానిలత్తోదియ మామఱై మన్నియ నఱ్ఱైకళ్**
ఆనవై శెప్పు మరుమ్ పొరుళత్తనైయే యరుళుమ్
తూనెరి కాట్టు మిరామానుశముని త్తోత్తిరమ్ శెయ్
ఊన మిల్ తూప్పులమ్మానోర్ పుకళ్ళన్ఱి యుయ్‌విలైయే

4. **ఉయ్యుమ్ వకై యిలై ఉత్తరవేదియిల్ వన్దుదిత్త**
శెయ్యవళ్ మేవియ శీరరుళాళరై చ్చిన్నై శెయ్యుమ్
మెయ్యవనెన్నై యిరామానుశ నరుళ్ మేవి వాళ్వుమ్
ఐయన్ ఇలఙ్గు తూప్పుల్ పిళ్ళైయాయ్న్ద పొరుళన్ఱియే

5. **అన్ఱివ్వులకినై యాక్కి అరుమ్ పొరుళ్ నూల్ విరిత్తు**
నిన్ఱ తన్నీళ్ పుకళ్ళ్ వేఙ్కడమామలై మేవి ప్పిన్నుమ్
వెన్ఱి ప్పుకళ్ళ్ తిరువేఙ్కడనాద నెనుఙ్కరువాయ్
నిన్ఱ నికళ్ళ్న్దు మణ్‌మేల్ నిన్ఱ నోయ్‌కళ్ తవిర్త్తననే

6. **విత్తకన్ వేదియన్ వేదాన్తదేశికన్ ఎఱ్ఱళ్ తూప్పుల్**
మెయ్‌త్తవ నుత్తమన్ వేఙ్కడనాదన్ వియన్ కలైకళ్

మొయ్‌త్తిడు నావిన్ ముళ్ళిక్కొడు వాదియర్ మూల నుఱ
క్రైత్తవ నెన్ఱుర్తైన్ కణ్డిలేన్ ఎన్ కడువినైయే

7. వినైకాళ్! ఉమక్కిని వేఱొరిడమ్ తేడవేణ్డు మెనై
చ్చిన మేవి మున్‌పోల్ శిదైక్కుమ్ వకై యిఱ్ఱిరిదు కణ్ణీర్!
ఎనెనిల్ ఇరామానుశముని యిన్నురై శేరుమ్ తూప్పుల్
పునితర్ ఎన్ పున్ది పుకున్ద తికళ్ందున్ద పొరున్దినరే

8. పొరున్ది ప్పువితనిల్ పొయ్‌వాళ్‌క్కై పూణ్‌కిన్ఱ పూరియర్‌కాళ్!
ఇరున్ద నరకినిడర్ కెడుమా*ఱ్ఱ* మఱికిన్ఱిలీర్!
పొరున్దుమ్ పొరుళొన్ఱు కేళీర్ పొఱ్ఱ మివ్విడర్ క్కడఱ్ఱు
వరున్దాదు తూప్పుల్ మా పూరుడన్ పాదమ్ వణఱ్ఱుమినే

9. వణక్క మొడుక్కమ్ వళక్క మొళుక్కమ్ ఇరక్కమ్ శేరుమ్
ఇణక్క ముఱుక్క మిళుక్కు మళుక్కు మికన్ద నిఱ్ఱుమ్
కుణక్కుల మోఱ్ఱు మిరామానుశన్ కుణఱ్ఱాఱుమ్ తూప్పుల్
అణుక్కనై ప్పిళ్ళైతనై యరణాక అడైపవర్‌క్కే

10. అడైపవర్ తీవినై మా*ఱ్ఱ*ి యరుళ్‌తరుమ్ తూప్పులైయ!
ఇదర్ తరు మిప్పిఱవి క్కడల్‌తన్నిల్ అమర్న్ద ఎన్నై
కడైయఱ ప్పాశమ్ కళ*ఱ్ఱ*ి నిన్ తాళిణై కాణుమ్ వణ్ణమ్
ఉడైయవనే! యరుళా యుణర్న్దార్ తఱ్ఱుళ్ కఱ్ఱుకమే!

11. కఱ్ఱుకమే యెన్ఱు కాశినియోరై క్కతిక్కమాట్టేన్
వెఱ్ఱిడైయే నిన్ఱు వెన్ద వత్తీయిలు మేవమాట్టేన్
పఱ్ఱుల కలైవల్ల పావలనే! పత్త రేత్తుమ్ తూప్పుల్
అఱ్ఱుతనే! యరుళాయ్ అడియేనుక్కరుమ్ పొరుళే

12. పొరుళాన దొన్ఱు మెన్నిఱ్ఱొరున్దాతు అతువన్ది యన్నో!
మరుళే మికుత్తు మఱైయవర్ నల్వళ*ఱ్ఱ*ి మా*ఱ్ఱ*ినిన్ఱేన్
తెరుళార్ మఱైముడి త్తేశికనే! ఎఱ్ఱళ్ తూప్పుల్ తేవే!
అరుళాయ్ ఇని ఎనక్కున్నరుళే యన్ది యాతిలైయే!

13. ఆఱాక వెణ్ణు మరుఱ్ఱరుమఞ్ఞానఱ్ఱాతల్ కొణ్డు
వేఱాక నిఱ్ఱుమ్ విరకెనక్కిలై విరత్తి యిలై
తేఱాదు తిణ్‌మది శీరార్ కతియిలుమ్ శెమ్‌పొన్ మేని
మాఱాద తూప్పుల్‌మాలే! మఱువే నిని నిన్ పదమే

14. నిన్ పదమ్ తన్నిలుమ్ నేరే యెనక్కిలై యన్ను కణ్డాయ్
నిన్‌పద మొన్ఱియ అన్బరిలున్నేశ మిలై యన్నో!
ఎన్ పడి కణ్డిని ఎన్‌పయనేదమిల్ తూప్పులెన్దాయ్!
ఉన్‌పడియే యరుళాలుదవాయ్ ఎనక్కున్నరుళే

15. ఉన్నరుళన్ఱి ఎనక్కొరు న*ఱ్ఱ*ుణై యిన్మైయినాల్
ఎన్నిరు వల్ వినై నీయే విలక్కి యిదఱ్ఱుతి
నున్నియ న*ఱ్ఱ*ిరుమన్దిర మోదుమ్ పొరుళ్ నిలైయే
పొన్నరుళాల్ అరుళాయ్ పుకళ్ తూప్పుల్ కులవిళక్కే!

16. విళక్కాకి వేఱ్ఱడ వెఱ్ఱినిల్ వాళ్ముమ్ విరై మలరాళ్
వళక్కాదల్ కొణ్డు ఉళైమార్బన్ తిఱుత్తు మునదడియార్
తుళక్కాద విల్లవర్ తఱ్ఱుళ్ తిఱుత్తిలుమ్ తూయ్‌మై యెణ్ణి
క్కళక్కాదల్ శెయ్యుమ్ నిలైకడియాయ్ తూప్పుఱ్ఱావలనే!

17. కావలన్ ఎఱ్ఱుళ్ కిడామ్బిక్కులపది యప్పుళాతమ్
తేమలర్ చ్చేవడి శేర్న్దు పణిన్దవర్ తమ్మరుళాల్
నా వలరుమ్ తెన్ వడమొళి నఱ్ఱొరుళ్ పె*ఱ్ఱ*ి నమ్బి
క్కావల తూప్పుఱ్ఱులత్తరశే! ఎమ్మై కాత్తరుళే

18. అరుళ్ తరు మారణదేశికనే! తూప్పులారముదే!
వరు కవితార్క్కిక శిఱ్ఱమే! వాదియర్ వాళ్‌వఱుత్తాయ్
ఇరు కైయుమ్ కూప్పి యురైక్కు మివ్విణ్ణప్ప మొన్ఱు కేళాయ్!
ఉరువ వెనక్కరుళా యెణ్ణు ముళ్ళ మున తొణ్డరైయే

19. తొణ్డరుకక్కుమ్ తుణైయడి వాళ్ది నిన్ తూముఱువల్
కొణ్డ ముకమ్ వాళ్ది వాళ్ది వియాక్కియా ముత్తిరైక్కై
పణ్డిరునామముమ్ వాళ్ది మణివడముమ్ పురినూల్
కొణ్డ శీర్ త్తూప్పుఱ్ఱులమణియే! వాళ్ది నిన్ వడివే

20. వడివళ*ఱ్ఱ*ుకు ఆర్న్ద వణ్ తూప్పుల్ వళ్ళల్ మెన్ మలరడిమేల్
అడియవరోద అన్దాది యిరుపదు మాయ్న్దురైత్తేన్
తిడముడనీతై త్తినన్తోఱు మాదరిత్తోదు మన్బర్
ముడియిడై నేర్ పదు న్తూప్పులమ్మాన్ పదమామలరే

తనియన్

శీరార్ తూప్పుల్ పిళ్ళై యన్దాది యెన్ఱ శెఴుమ్ తమిఴ్మాల్
నేరాక వేదాన్త దేశికర్ తాళిణై కీఴ్ మొఴిన్దాన్
ఏరార్ మఱైప్పొరుళెల్లామ్ ఎడుత్తు ఇవ్వులకుయవే
శీరాకియ వరదారియన్ పాదమ్ తుణై నమక్కే

శెఴు తమిఴ్మాల్ = అందమైన ద్రావిడభాషలో, శీర్ ఆర్= మహిమ (కావ్య గుణాలు) నిండిన, తూప్పుల్ పిళ్ళై అన్దాది ఎన్ఱ = తూప్పుల్ పిళ్ళై అన్దాది అనే పేరును కల ప్రబంధాన్ని, నేర్ ఆక = స్పష్టంగా, వేదాన్త దేశికర్ = శ్రీమన్నిగమాంతదేశికుల, తాళ్ ఇణై కీఴ్ = రెండు శ్రీ చరణాలకింద (విషయంలో), ఇ ఉలకు ఉయ = ఈ లోకం అంతా ఉజ్జీవించడం కోసం, శీర్ ఆర్ = గొప్పతనం నిండిన, మఱై = వేదాలలోని, పొరుళ్ ఎల్లామ్ = గూఢంగా ఉండే, చరమపర్వనిష్ఠారూప పరమార్థాన్ని అంతటినీ ఉద్ధరించి, మొఴిన్దాన్ = పలికారు; శీర్ ఆకియ = జ్ఞానం, భక్తి మొదలైన కల్యాణ గుణాలు మూర్తీభవించిన, వరదారియన్ = కుమారవరదాచార్యులవారి, పాదమ్ = శ్రీపాదాలే, నమక్కు = మనకు, తుణై = రక్షకం.

పిళ్ళై అన్దాదిని అనుగ్రహించిన కుమారవరదాచార్యులవారిని స్తుతించే ముక్తక పాశురం ఇది. **"శీరార్"** అనే విశేషాన్ని **"తూప్పుల్"**కు అన్వయించవచ్చు. లేక, పిళ్ళైకు అన్వయించవచ్చు. తూప్పుల్‌కు అన్వయించినపుడు ఆ దివ్యదేశవైభవం, వైలక్షణ్యం ఈ పదంవల్ల స్పష్టపడుతుంది.

ఈ దివ్యదేశానికి ఉండే వైలక్షణ్యం ఏమంటే– **"ఉన్నన్నై ప్పిఱవి పిఱన్దన పుణ్ణియమ్ యాముడైయోమ్"** అనే రీతిలో శ్రీదేశికుల అవతారానికి తగిన చోటు కావడమే. అన్దాదికి కూడా ఈ **"శీర్"** అనే విశేషణాన్ని అన్వయించవచ్చు. అపుడు ఈ ప్రబంధం వేదతాత్పర్యసారం అయిన చరమపర్వనిష్ఠను ప్రతిపాదించే వైలక్షణ్యాన్ని కల్గి ఉండడాన్ని ఈ పదం సూచిస్తున్నదనవచ్చు. లేక, ఈ ప్రబంధంలో గల శబ్దమాధుర్యం, అర్థ గాంభీర్యం మొదలైన కావ్యగుణాలను తెలుపుతున్నదనికూడా చెప్పవచ్చు. **"శెన్దమిఴ్మాల్"** అనే పాఠం లక్షణవిరుద్ధం కనుక పరిగ్రాహ్యం కాదు. ఆ పాఠానిబట్టి గణభంగదోషంకూడా ప్రాపిస్తుంది. అక్షరాలు తగ్గుతాయి కూడా. **"ఏరార్ మఱైప్పొరుళ్ ఎల్లామ్ ఎడుత్తు మొఴిన్దాన్"** – అనే ఈ పాశుర ప్రయోగంలోని తాత్పర్యాన్నిగూర్చి విచారించేవారిలో కొందఱు ఈ ప్రబంధంలో వ్యక్తం చేయబడ్డ వేదపరమార్థం ఏమి? అనే సందేహాన్ని పడవచ్చు. శ్రీ దేశికులు గురుపరంపరాసారంలో **"భగవద్విషయత్తిల్‌పోలే గురువిషయత్తిలుమ్ పరైయాన భక్తియై ఉడైయవనుక్కు అపేక్షితార్థఙ్గళెల్లామ్ ప్రకాశిక్కుమ్ – ఎన్ఱ మిడమ్ కరజాబాలాదిశ్రుతికళిలుమ్, సంజయాది వృత్తాన్తఙ్గళిలుమ్ ప్రసిద్ధమ్"** (భగవద్విషయంలో వలె ఆచార్యునిపట్లకూడా గొప్ప భక్తిని కలవానికి ఆవశ్యకాలైన అర్థాలన్నీ ప్రకాశిస్తాయి– అనే విషయం కరజాబాలాదిశ్రుతులలోను, సంజయాది వృత్తాంతాలలోను ప్రసిద్ధం) అని పల్కిన సూక్తిని దీనికి సమాధానంగా గ్రహించవచ్చు. **"యస్య దేవే పరా భక్తిః యథాదేవే తథా గురౌ, తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః"** (ఎవరికి దైవం విషయంలో పరభక్తి ఉన్నదో, దైవం విషయంలోవలెనే ఎవరికి గురువుపట్ల పరభక్తి ఉన్నదో, ఆ మహాత్మునకు గురువుచేత చెప్పబడ్డ అర్థాలు, చెప్పబడని అర్థాలుకూడా భాసిస్తాయి.) అని, **"ఆచార్యవాన్ పురుషో వేద"** ఇత్యాది ఉపనిషద్వాక్యాలను దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా దేశికులు అనుగ్రహించారు. ఆచార్యప్రావణ్యం లేనివారికి ఏ వేదపరమార్థం తెలియదు అనేది, ఆచార్యనిష్ఠే చాలా ముఖ్యం అనేది సకలవేదాంత సారార్థం కనుక, ఆ అర్థం ఈ పిళ్ళై అన్దాదిలో ప్రకాశిస్తున్నది కనుక, దీనిని తెలిసినట్లయితే ఉపనిషదర్థాలను అన్నిటినీ తెలిసినవారై ఉంటారని తాత్పర్యం.

"ఏరార్ మఱై" అనే ప్రయోగంద్వారా ఉపనిషత్తు అనే అర్థం బోధింపబడుతుంది. తనలో ఉండే పరమార్థాన్ని అయోగ్యులకు కనపడకుండా మఱుగుపఱచే అనే వ్యుత్పత్తిని కల ఈ పదంయొక్క ప్రయోగం ఇక్కడ చాలా సముచితం. అర్థాలను మఱుగుపఱచే **"మఱై"** కనుకనే, అందులోని రహస్యార్థాలను ప్రబంధకర్త వెలువరించవలసివచ్చింది. **"శీరాకియ"** ఈ ప్రయోగానికి **"తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః, ప్రాజ్ఞవత్"** అనే బ్రహ్మ సూత్రసరణిలో అర్థాన్ని నిర్వహించాలని అణ్ణాస్వామివారి వ్యాఖ్య. **"విజ్ఞానం యజ్ఞం తనుతే", "మాలే"** వంటి ఉభయవేదాలలోని ప్రయోగాలు ఇటువంటివే. **"మఱైప్పొరుళ్ ఎల్లామ్" – "వేదై శ్చ సర్వై రహ మేవ వేద్యః"** అని అంటూ సాక్షాత్తు భగవానుడు తానే సకలవేదాలవల్ల తెలియదగిన పరమార్థం– అని అన్నాడు. **"విదుః కృష్ణం బ్రాహ్మణా స్తత్త్వతో యే తేషాం రాజన్! సర్వయజ్ఞా స్సమాప్తాః"** అని అంటూ మహర్షులు, భగవానుడే ప్రాప్యప్రాపకభూతుడనే తత్త్వాన్ని తెలియడం వేదాన్ని తెలియడమేనని, ఆ విధంగా తెలిస్తే అన్ని యజ్ఞాలు నిర్వహించినట్లేనని అన్నారు. ఇక్కడ ప్రబంధకర్త ఆచార్యులను ప్రాప్యంగా, ప్రాపకంగా తెలిసి, ఆ తత్త్వాన్ని నమ్మి ఉండడం వేదార్థాలను అన్నిటినీ తెలియడమేనని అంటున్నారు. ఇది కేవలం **"మఱై ప్పొరుళ్"** కాదు, **"ఏరార్ మఱైప్పొరుళ్"** అని అంటున్నారు. సామాన్యధర్మం విశేషధర్మంద్వారా తిరోహిత మయేటట్లుగా ఇక్కడ ఆచార్యులే ప్రాప్యప్రాపకభూతులనే విశేషతత్త్వం శ్రీమన్నారాయణుడే ప్రాప్యప్రాపక భూతుడనే సామాన్యతత్త్వాన్ని అప్రధానంగా చేస్తున్నది. ఈ విశేషతత్త్వాన్నేకదా శ్రీ వేంకటేశ్వరుని, శ్రీరంగనాథుని రూపాలలో భగవానుడు సాక్షాత్తు తాను ఆచరించి చూపాడు. ఇక, క్రమంగా ప్రబంధంలోని విశేషాలు సంగ్రహంగా విన్నపింపబడతాయి.

పిళ్ళైయన్దాది – ఆచార్యవరివస్యావ్యాఖ్యానము

మామలర్ మన్నియ మఱ్ఱై మకిఴ్న్దుఱై మార్బినన్ తాళ్
తూ మలర్ శూడియ తొల్లరుళ్ మాఱన్ తుణై యడిక్కీఴ్
వాఴ్వై యుకక్కుమ్ ఇరామానుశముని వణ్మై పోన్ఱ్రుమ్
శీర్మైయిన్ ఎఱ్ఱళ్ తూప్పుల్ పిళ్ళై పాదమ్ ఎన్ శెన్నియదే 1

మా మలర్ = గొప్ప తామరపూవులో, మన్నియ = మన్నికగా ఉండే, మఱ్ఱై = లక్ష్మీదేవి, మకిఴ్న్దు = సంతోషించి, ఉఱై = నిత్యవాసం చేసే, మార్బినన్ = వక్షఃస్థలాన్ని కలవాడు. అయిన భగవానునియొక్క, తాళ్ తూ మలర్ = శ్రీచరణాలు అనే పరిశుద్ధమైన తామరపూలను, శూడియ = (శిరస్సులో) అలంకరించుకొన్న, తొల్ = అనాది అయిన, అరుళ్ మాఱన్ = కృపను కల నమ్మాఴ్వార్లయొక్క, తుణై అడి కీఴ్ = రెండు శ్రీచరణాల కింద, వాఴ్వై ఉకక్కుమ్ = ఉజ్జీవనాన్ని ఆశించే, ఇరామానుశముని= శ్రీరామానుజుల, వణ్మై పోన్ఱ్రుమ్ శీర్మైయిన్ = ఔదార్యాన్ని పొగడే గొప్పతనాన్ని నిండుగా కల, ఎఱ్ఱళ్ తూప్పుల్ పిళ్ళై పాదమ్ = మాకు (స్వామి అయిన) తూప్పుల్ శ్రీదేశికుల శ్రీచరణాలు, ఎన్ శెన్నియతు = నా శిరస్సుపై ఉంటాయి.

గొప్ప తామరపూవులో పొందికగా ఉండే మహాలక్ష్మి తనమనస్సులో ఆనందించి నిత్యవాసం చేసే వక్షఃస్థలాన్ని కల భగవానుని శ్రీచరణాలు అనే పరిశుద్ధమైన పుష్పాలను శిరోభూషణంగా కలవారు, అవ్యాజమైన కరుణను కలవారు అయిన నమ్మాఴ్వార్ల శ్రీ చరణాలు రెండిటికింద ఉజ్జీవనాన్ని ఆనందంతో పొందిన భగవద్రామానుజుల ఔదార్యాది గుణాలను కీర్తించడం అనే గొప్పతనాన్ని కలవారై, మాకు స్వామి అయిన శ్రీవేదాంత దేశికుల శ్రీ చరణాలు నా తలపై (భూషణంగా) ఉంటాయి.

శ్రీ వేదాంతదేశికుల శ్రీ చరణాలు నా తలపై ఉంటాయి. ఆ శ్రీ చరణాలు ఎటువంటివి? అని అంటే –

(ఇరామానుశముని వణ్మై పోన్ఱ్రుమ్ శీర్మైయిన్) – భగవద్రామానుజుల కల్యాణ గుణాలను నోరార స్తుతించే అతిశయాన్ని కలవారు. యతిరాజసప్తతిలో దేశికులు చేసిన భగవద్రామానుజ గుణకీర్తనం సుప్రసిద్ధం, అనితరంసాధారణంకదా! అంతేకాదు, **"మణినా వలయం వలయేన మణిః"** అని అన్నట్లు భగవద్రామానుజుల కల్యాణగుణాల అతిశయానికి సాటివచ్చే శ్రీసూక్తి వైభవాన్ని కలవారు దేశికులు– అనే అర్థం ఇక్కడ

వ్యంగ్యం. **"వణ్మైయినాలుమ్"** అని అంటూ తిరువరఙ్గత్తముదనార్ శ్రీరామానుజుల ఔదార్యాన్ని పొగిడారు. ఆ స్తుతి ద్రావిడంలో అయితే, శ్రీ దేశికులు చేసిన యతిరాజ సప్తతి సంస్కృతభాషలో ఉన్నది. **"పార్థ ఏవ ధనుర్ధరః"** అని అన్నట్లు ఎంతోమంది శ్రీరామానుజుల గుణమహిమను కీర్తించినా, శ్రీరామానుజుల గుణౌదార్యానికి సాటి వచ్చే స్తుతిని చేసినవారు దేశికులు మాత్రమే– అనే స్వారస్యం ఈ ప్రయోగంద్వారా ధ్వనిస్తుంది. ఇక, ఆ శ్రీరామానుజులు ఎటువంటి వారు? అని అంటే,

(మాఱన్ తుణై అడిక్కీఴ్ వాఴ్వై ఉకక్కుమ్) – **"మాఱన్ అడి పణిన్దు ఉయన్ద ఇరామానుశన్"** (శఠకోపుల శ్రీచరణాలను సేవించి ఉజ్జీవించిన శ్రీరామానుజులు) అని తిరువరఙ్గత్తముదనార్లు, **"మాధవాంఘ్రిజలజద్వయనిత్యసేవాప్రేమావిలాశయ పరాంకుశపాదభక్తమ్"** అని వరవరమునులు కీర్తించిన రీతిలో నమ్మాఴ్వార్ల శ్రీ చరణాలను సేవించి, తరించినవారు. ఆ నమ్మాఴ్వార్లు ఎటువంటి వారు? అని అంటే–

(మామలర్ మన్నియ మఱ్ఱై మకిఴ్న్దుఱై మార్బినన్ తాళ్ తూమలర్ శూడియ తొల్లరుళ్ మాఱన్) – **"అకలకిల్లేన్ ఇఱైయుమ్ ఎన్ను అలర్మేల్మఱ్ఱై ఉఱై మార్బా!"** (క్షణకాలం అయినా విడిచి ఉండలేను– అని నిత్యం లక్ష్మీదేవి నివసించే వక్షఃస్థలాన్ని కలవాడా!) అని అన్న రీతిలో లక్ష్మీదేవి నిత్యం నివసించే వక్షస్సును కల భగవానుని శ్రీ చరణాలను **"అడిచ్చియోమ్ తలమిశై నీ అణియాయ్ అఴియమ్ కణ్ణా! ఉన్ కోలప్పాదమ్"** (దాసురాంద్రం అయిన మా శిరస్సులకు ఆభరణంగా నీ అందమైన పాదాలను ఓ సుందరనేత్రుడవైన శ్రీకృష్ణా! అలంకరించవయ్యా) అని తాము ఆశపడ్డ రీతిలో శిరోభూషణంగా కలవారు; **"పయనన్తాకిలుమ్ పాఴ్గలరాకిలుమ్ శెయల్ నన్తాక త్తిరుత్తి ప్పణికొళ్వాన్"** (నావల్ల ప్రయోజనం లేకపోయినా, నాలో ఏ మంచి లేకపోయినా, నా ప్రవృత్తిని చక్కగా ఉండేటట్లు సంస్క రించి, నానుండి కైంకర్యం స్వీకరిస్తాడు) అని మధురకవులు కీర్తించినట్లుగా నిర్హేతుకకృపను కలవారు. **"తొల్"** అనే విశేషణపదం నమ్మాఴ్వార్ల కరుణయొక్క నిర్హేతుకత్వాన్ని, ఆకస్మికత్వాన్ని తెలుపుతుంది.

ఏతావతా– భగవద్భక్త శిఖామణి, పరమకారుణికులు అయిన నమ్మాఴ్వార్ల కృపను అన్వేషించి పొందినవారైన భగవద్రామానుజుల కల్యాణగుణాలలో అభినివేశాన్ని కల దేశికుల శ్రీచరణాలు **"ఎన్ శెన్నిక్కు మలర్న్ద పూవే"** (నా శిరస్సుకు ఆభరణం) అని అన్న రీతిలో నా శిరస్సును భూషించే నగ – అని అన్నట్లయింది.

గ్రంథారంభాన్ని మంగళాచరణపూర్వకంగా ప్రారంభించాలన్నది **"మంగళాదీని మంగళమధ్యాని మంగళాంతాని చ శాస్త్రాణి ప్రథంతే"** అని శాస్త్రనియమం. అందువల్ల

ఈ ప్రబంధకర్తకూడా **"మా"** అనే మంగళశబ్దప్రయోగంద్వారా ఈ ప్రబంధారంభాన్ని చేస్తున్నారు. ఈ పదం శబ్దశక్తిద్వారా మంగళదేవత అయిన లక్ష్మీదేవిని తెలుపుతుంది. **"ఇందిరా లోకమాతా మా"**– అని అమరకోశ వచనం. **"మలర్"** అనే పుష్పసామాన్యాన్ని చెప్పే పదం ప్రకృతంలో సందర్భానుగుణంగా పద్మమనే విశేషార్థంలో పర్యవసిస్తున్నది. ద్రావిడంలో ఇటువంటి పదాలకు లక్షక **"ఆకుపెయర్"** అని పేరు. **"మఙ్గై"** – ఎల్లప్పుడూ కన్యక పరువాన్ని కల్గిన స్త్రీ. ఈ పరువానికి వయస్సు పన్నెండేళ్ళనుండి పదమూడువరకు. **"మాఅన్"** నమ్మాళ్వార్లు అవతరించినప్పటికినుండీ ఏడవడం కాని, పాలు తాగడం కాని– ఇటువంటి శిశువుకు సహజం అయిన పనులను వేటినీ చేయకుండా, వాటికి మాఱుగా ప్రవర్తించి నందువల్ల ఈ పేరు వీరికి వచ్చింది. ప్రబలమైన కర్మలకు ప్రత్యనీకంగా–అంటే–ప్రత్యర్థిగా ఉన్నందువల్ల, అన్యమతాల వాదాలను నిరసించి, వాటికి తగిన మాటలను పల్కడంవల్ల, పాండ్యదేశంలో అవతరించిన ప్రధానులైనందువల్ల వీరికి ఈ పేరు వచ్చిందనికూడా కొందరంటారు. **"వణ్మై"** – దాతృత్వం. అంటే – ఔదార్యం. ఇది మిగిలిన కల్యాణగుణాలను అన్నిటినీ ఉపలక్షిస్తుంది. **"వణ్మై"** అనే పదం గుణసామాన్య వాచకమని కూడా కొందరు వివరించారు. ఈ పదం శ్రీరామానుజుల కృపామాత్రప్రసన్నాచార్యత్వాన్ని సూచిస్తుంది. తిరుక్కోట్టియూర్‌నమ్బివద్ద తాము ఆలకించిన చరమశ్లోక రహస్యార్థాలను ఆశ కల్గినవారికి అందరికీ వ్యక్తం చేసిన ఔదార్యం, లోకం అంతా ఉజ్జీవించడం కోసం శ్రీరంగంలో పంగునిమాసం ఉత్తరానక్షత్రంనాడు శ్రీరంగనాయకీ–శ్రీరంగనాథులు కలసి సింహాసనంలో వేంచేసి ఉన్నపుడు శరణాగతి చేసిన ఔదార్యం, వేదార్థాలకు అనుగుణంగా బ్రహ్మసూత్రాలను శ్రీభాష్యం అనే వ్యాఖ్యను వెలయించిన ఔదార్యం – ఇత్యాదులు భావ్యాలు. ఈ మొదటి పాశురం చివరలో గల **"శెన్నియదే"** అనే ప్రయోగం లోని **"శెన్ని"** అనే పదంలో రెండవ పాశురం ప్రారంభం అవుతున్నది. ఇదే క్రమాన్ని మిగిలిన పాశురాలలోకూడా చూడవచ్చు.

"మామలర్.... శూడియ", "తొల్లరుళ్... ఉకక్కుమ్", ఇరామానుశ.... శీర్‌మైయన్" అనే ప్రయోగాలను నేరుగా దేశికులకే అన్వయించి, భగవానునితో, ఆళ్వార్లతో శ్రీదేశికులకు సంబంధం చెప్పబడినట్లుగా కూడా చెప్పవచ్చునని వాఖ్యానాంతరంలో వివరింపబడింది.

2. శెన్ని వణఙ్గ చ్చిఱు పని శోర ఎన్ కణ్ణిణైకళ్
వెన్నరకఙ్గళుమ్ వీయ వియన్ కతి యిన్ఱ మేవ
త్తున్ను పుకళ్ఱుదై త్తూప్పుల్ తురన్తరన్ తూమలర్‌త్తాళ్
మన్నియనాళ్‌కళు మాకుఞ్చొల్? మా నీలత్తీర్! నమక్కే

మా నిలత్తీర్ = విశాలమైన భూమిలో ఉంటే ఓ జనులారా! ఎన్ శెన్ని వణఙ్గ = నా శిరస్సు నమస్కరించేటట్లు, కణ్ ఇణైకళ్ = నేత్రాలు రెండు, శిఱు పని శోర = (ఆనందం వల్ల స్రవించే) చిన్ని బాష్పకణాలు స్రవించేటట్లు, వెమ్ నరకఙ్గళుమ్ వీయ = క్రూరనరకాలు నశించేటట్లు, వియన్ కతి ఇన్ఱమ్ మేవ = అద్భుతమైన మోక్షగతిలోని ఆనందాన్ని పొందేటట్లు, తున్ను పుకళ్ఱుదై = గొప్ప కీర్తిని కల, తూప్పుల్ తురస్తరన్ = తూప్పుల్‌లోని స్వామి అయిన శ్రీదేశికుల, తూ మలర్ తాళ్ – పరిశుద్ధాలైన పూలవంటి శ్రీచరణాలు, మన్నియ నాళ్‌కళుమ్ = మన శిరస్సుపై స్థిరంగా ఉండి ప్రకాశించే దినాలు, నమక్కు ఆకుఞ్చొల్ = మనకు ఘటిస్తాయా!

విశాలమైన భూమండలంలో ఉండే జనులారా! నా శిరస్సును వంచేటట్లు, నా కళ్ళు రెండు చల్లని ఆనందబాష్పాలు స్రవించేటట్లు, క్రూరమైన నరకాలు తొలగేటట్లు, గొప్ప ఆనందాన్ని ఇచ్చే అర్చిరాదిగతి సిద్ధించేటట్లు, స్థిరమైన కీర్తిని కలవారు తూప్పుల్ గ్రామంలో అవతరించిన ధురంధరులు అయిన దేశికులయొక్క పరమపవిత్రాలైన శ్రీ చరణకమలాలను ఆశ్రయించే దినాలు మనకు సమకూడుతాయా! ఆ గొప్ప భాగ్యం ఏనాటికైనా మనకు లభిస్తుందా?

నమ్మళ్వార్లు తిరువాఅన్ విళై అనే కేరళ దేశంలోగల దివ్యక్షేత్రంలోని అర్చామూర్తి విషయంలో అభినివేశాన్ని పొంది, **"అన్బుత్తు అమర్న్ద వలమ్ శెయ్‌దు కైతొళుమ్ నాళ్‌కళుమ్ ఆకుఞ్చొల్!** (భక్తిని కల్గి, ప్రదక్షిణం చేసి, అంజలిని ఘటించే దినాలు ఘటిస్తాయా?) అని ఆశపడినట్లే, కుమారవరదాచార్యస్వామివారుకూడా దేశికుల విషయంలో అత్యంతం అభినివేశాన్ని పొంది, వారి శ్రీ పాదాలలో తాము నిరవధికమైన, నిరంతరమైన సకలవిధకైంకర్యాలను చేయాలని ఆశపడుతూ, ఆ కాలం ఎపుడు సమకూడుతుందో! ఏమో! అని ఎదురు తెన్నులు చూస్తున్నారు.

(శెన్ని వణఙ్గ) – "కామన్ తిరుమరువు తాళ్ మరువు శెన్నియదే" అని అంటూ ఆళ్వార్లు భగవానుని శ్రీపాదాలను నమస్కరించడం చేతనుల కర్తవ్యమని అన్నారు. ఇక్కడ వీరు, ఆచార్యుల శ్రీపాదాలకు నమస్క రించడంకోసమే శిరస్సు సృష్టింపబడిందని అంటున్నారు. **"విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయ నివేదితుమ్"** అనే సూక్ష్మార్థాన్ని ఆచార్యుల విషయంలో అన్వయించి పల్కుతున్నారు.

(కణ్ణిణైకళ్ శిఱుపని శోర) – "కణ్ణనీర్‌కళ్ తుళ్ళఞ్జోర త్తుయిలణై కొళ్ళేన్" (కన్నీళ్ళు స్రవిస్తూ ఉండగా నిద్రించడం కోసం శయ్యను చేరలేకుండా ఉన్నాను) అని,

"ఉడమ్బెలామ్ కణ్ణనీర్ శోర నళ్ళిరుళ్ అళవుమ్ పకలుమ్ నాన్ అఱైప్పన్ నారాయణా! ఎన్నుమ్ నామమ్" (దేహం అంతా కన్నీరు స్రవించగా, రాత్రి సమయం అంతా, పగలు అంతా నేను "నారాయణా!" అనే నామాన్ని అనుసంధిస్తాను) అని చెప్పిన రీతిలో భగవద్విషయంలో **"వణ్ పొన్ని పేరాఱు పోల్"** (గొప్ప కావేరీనదీ ప్రవాహంవలె) వచ్చే కన్నీటిని ఆళ్వార్లు పొందితే, ఆ స్థితిని వీరు ఆచార్యుల విషయంలో పొందారు. **"ఆహ్లాదశీతనేత్రాంబుః పులకీకృతగాత్రవాన్"** అనే సూక్ష్మార్థాన్ని ఆచార్యుల విషయంలో వీరు అనుసంధిస్తున్నారు.

(వెన్నరకఱ్ఱుమ్ వీయు) – క్రూరనరకాలు తొలగడం – భగవద్విషయకమైన జ్ఞానంద్వారా సంభవిస్తుందని మిగిలినవారి నమ్మకం. **"పాపిష్ఠః క్షత్రబంధుశ్చ పుండరీకశ్చ పుణ్యకృత్, ఆచార్యవత్తయా ముక్తౌ తస్మాదాచార్యవాన్ భవేత్"** (పాపిష్ఠివాడైన క్షత్రబంధువు, పుణ్యాన్ని చేసిన పుండరీకుడుకూడా సదాచార్యాశ్రయణంవల్ల ముక్తులయ్యారు. అందువల్ల సదాచార్యసమాశ్రయణాన్ని చేయాలి) అని, **"తన్ కురువిన్ తాళిణైకళ్తన్నిల్ అన్బు ఒన్ఱిల్లాదార్ అన్బు తన్బాల్ శెయ్దాలుమ్ అమ్బుయకోన్ ఇన్బమికు విణ్ణాడు తానళిక్క వేణ్డియిరాన్ ఆదలాల్ నణ్ణార్ అవర్కళ్ తిరునాడు"** (గురువు శ్రీపాదద్వయిపట్ల భక్తి లేనివారు తన విషయంలో భక్తిని కల్గినవారైనా, శ్రియఃపతి వారికి గొప్ప ఆనందాన్ని కల పరమపదాన్ని తాను అనుగ్రహించడు. అందువల్ల వారు పరమపదాన్ని పొందరు) అని చెప్పే రీతిలో భగవానుడుకూడా ఆచార్యానుగ్రహాన్ని ఆధారంగా చేసికొనే సద్గతిని అనుగ్రహిస్తున్నాడు కనుక, నరకనాశకత్వం 'సదాచార్యునకే తగినది అని వీరి విశ్వాసం. **"నరకనాశనై"** – అని అంటూ ఆళ్వార్లు భగవానుని స్తుతించిన సూక్తి ఇక్కడ దేశికుల విషయంలో అన్వయింపబడింది.

(వియన్ కతి ఇన్బ మేవ) – **"ఞానమ్ అనుట్టానమ్ ఇవై నన్ఱాకనే యుడైయనాన కురువై యడైన్దక్కాల్ మానిలత్తీర్! తేనార్ కమలత్తిరు మామకళ్ కొళునన్ తానే వైకున్దమ్ తరుమ్"** (జ్ఞానం, అనుష్ఠానం – అనే వీటిని చక్కగా కల్గిన గురువును ఆశ్రయిస్తే, ఓ లోకంలోని జనులారా! తేనె నిండిన పద్మంలో నిత్యనివాసం చేసే లక్ష్మీదేవికి వల్లభుడైన స్వామి తానే స్వయంగా వైకుంఠాన్ని అనుగ్రహిస్తాడు) కనుక, **"నలమన్ద మిళై దోర్ నాడు"** (అంతులేని ఆనందాన్ని గల నాడు) అయిన శ్రీవైకుంఠంలో మోక్షసామ్రాజ్య రూపమహానందాన్ని ఆచార్యానుగ్రహమూలంగానే పొందుతాడు. అందువల్ల పరమ పురుషార్థం సిద్ధించే రీతిలో **"తున్ను పుకళ్ఞాయై త్తూప్పుల్ తురన్తరన్ తూమలర్తాళ్ మన్నియ నాళ్కళు మాకుఞ్ఞోల్."**– సర్వతోవ్యాప్తమైన కీర్తిని కల తూప్పుల్‌లో అవతరించిన

దురంధరులు (స్వామి) అయిన శ్రీ దేశికుల పవిత్రశ్రీచరణాలను ఆశ్రయించే దినాలు ఘటిస్తాయా? దిగంతవిశ్రాంతకీర్తులైన దేశికశిఖామణుల శ్రీచరణాలను చేరే కాలం మనకు లభిస్తుందా? అని ఆశిస్తున్నారు. **"నాళ్కళ్"** అనేపదం మాసాలు, సంవత్సరాలు, కల్పాలు మొదలైన వానినన్నిటిని లక్షిస్తుంది.

సదా శ్రీదేశికచరణసన్నిధానంలోనే ఉంటూ, వారి కైంకర్యంతో కాలక్షేపం చేసే గ్రంథకర్త ఈ రీతిలో తమకు దేశికసేవాభాగ్యం లభించినట్లు, అపూర్వంగా దానిని పొందాలని ఆశించడంలో ఏమి పరమార్థం? అని అంటే, సిద్ధించిన ఈ పురుషార్థం నిర్విఘ్నంగా చిరకాలం కొనసాగుతుందా? అనే అస్థానే భయంతోనే ఈ రీతిలో పలికారని గ్రహించాలి. ఈ విధంగా ఆశించడం స్వరూపసమర్పణంలోకే చేరుతుంది. నిత్యం భగవద్వక్షఃస్థలంలో ఉంటూ, నిత్యసంశ్లేషాన్ని కల్గి ఉండే లక్ష్మీదేవిసైతం **"అకలకిల్లేన్, అకలకిల్లేన్"** అని కదా ప్రార్థిస్తూ ఉంటుంది. ఈ విధంగా ప్రార్థించనిదే చేతనస్వరూపం పూర్ణంకాదు. ప్రాప్యభూతుడైన పరమాత్మయొక్క అనుభవంలో గల వైలక్షణ్యాన్ని చూస్తే అది ఆవిధంగానే ప్రార్థించేటట్లు చేస్తుంది. **"అప్పొళుదైక్కు అప్పొళుదు ఎన్నారావముదమే"** అని అంటూ ఆళ్వార్లు భగవదనుభవం నిత్యనూతనం, అపర్యాప్తామృతం అని అనడాన్ని ప్రకృతంలో ఆచార్యకైంకర్యానుభవవిషయంలో అన్వయించి, అనుసంధిస్తున్నారు. కనుక, ప్రాప్యవైలక్షణ్యాన్ని చూచినా, ఈ ప్రార్థన అర్థవంతమే. ఆ విధంగా ప్రార్థించేటట్లు చేయలేని ప్రాప్యానికొక నమస్కారం – అని కదా ఆచార్యసూక్తి. ప్రథమపర్వం అయిన భగవత్కైంకర్యానికే ఇంత వైలక్షణ్యం ఉన్నపుడు చరమపర్వంగా, ఉత్తమంగా కీర్తింపబడే ఆచార్యకైంకర్యానుభవంలో ఎంత వైలక్షణ్యం ఉండాలి! **"పరాంకుశమునీంద్రాది పరమాచార్యసూక్తయః, స్వదంతాం మమ జిహ్వాయై స్వయ మేవ యతీశ్వర!"** ఇత్యాది ప్రయోగాలు ఇటువంటివే. ఇరామానుశనూఱ్ఱన్దాది ప్రబంధంలో చివరలో – **"నమ్తలైమిశైయే ఇరామానుశ నడి ప్పూమన్నవే పఙ్కయమామలర్ ప్పావైయై ప్పోత్తుమ్"** అని పల్కిన సూక్తి గమనార్హం. ఆ సూక్తిలో ప్రార్థించినదికూడా విచ్ఛేద రాహిత్యమే కదా! **"మన్నియ నాళ్కళుమ్ ఆకుఞ్ఞోల్?"**– అనే ప్రయోగానికి ఇటువంటి దినాలవంటివి వేఱు దినాలు ఉంటాయా? – అని తాత్పర్యమని కొందఱు వివరించారు. కాని, అది సరసం కాదు. తాము పొందగోరిన అలభ్యలాభం లోకంలోనివారికందఱికీ దక్కాలనే ఉదారహృదయంతో **"మానిలత్తీర్!"** అనే సంబోధనను చేశారు. **"తొణ్ణైక్కులత్తిలు ళ్ళీర్"** అని అంటూ పల్లాణ్డు ప్రబంధంలో పెరియాళ్వార్లు భగవన్మంగళాశాసనంకోసం ప్రపన్నులను అందరినీ ఉదారంగా ఆహ్వానిస్తే, ఇక్కడ వీరు ఆచార్యమంగళాశాసనార్థం

లోకులను అందరినీ ఉద్దేశించి పల్కుతున్నారు. **"ఏకః స్వాదు న భుంజీత"** అనే పరమధర్మం సర్వత్ర అన్వయిస్తుందికదా!

3. మానిలత్తోదియ మామఱై మన్నియ నల్కలైకళ్
ఆనవై శెప్పు మరుమ్ పొరుళత్తనైయే యరుళుమ్
తూనెరి కాట్టు మిరామానుశముని త్తోత్తిరమ్ శెయ్
ఊన మిల్ తూప్పులమ్మానోర్ పుకழ్ అన్ఱి యుయ్విలైయే

ఆనవై = చేతనులకు తగినవానిని, శెప్పుమ్ = వ్యక్తం చేసే, మా నిలత్తు ఓదియ= విశాలమైన భూమిలో అధ్యయనం చేయబడే, మా మఱై = అంతు లేని వేదాలు, మన్నియ= వాటికి తగినట్లున్న, నల్ కలైకళ్ = గొప్ప శాస్త్రాలు (అనే వీటియొక్క), అరుమ్ పొరుళ్ అత్తనైయే = అరుదైన అర్థాలను అదే విధంగా ఏ కొఱత లేకుండా, అరుళుమ్ = అనుగ్రహించే, తూ నెఱి = పవిత్రమైన శరణాగతిమార్గాన్ని, కాట్టుమ్ = వ్యక్తం చేసే వారు అయిన, ఇరామానుశముని తోత్తిరమ్ శెయ్ = శ్రీరామానుజులను స్తుతించేవారు, ఊనమ్ ఇల్ = ఏ కొఱత లేనివారు అయిన, తూప్పుల్ అమ్మాన్ = తూప్పుల్‌లో అవతరించిన స్వామి అయిన శ్రీదేశికుల, ఓర్ పుకழ్ అన్ఱి = సాటి లేని కీర్తి తప్ప ఉయ్వు ఇలై = ఉజ్జీవనం (ఇంకొకటి) లేదు.

విశాలమైన భూమండలంలో అనాదిగా పరంపరానుగతంగా అధ్యయనం చేయబడే అనంతాలైన వేదాలు, ఆ వేదాల అర్థాలను ఉపబృంహణం చేసే స్మృతీతిహాస పురాణాది గ్రంథాలు – అనే వీటిచే ప్రతిపాదింపబడేవి, పొందడానికి అనువైనవి అయిన పురుషార్థ లను అన్నిటినీ భగవానుడు మనకు అనుగ్రహించడానికి కారణమైన శరణాగతి అనే గొప్ప ఉపాయాన్ని చూపించే భగవద్రామానుజులను స్తుతించేవారు, ఏ కొఱత లేనివారు, తూప్పుల్ అగ్రహారంలో అవతరించిన ఆర్యులైన దేశికుల నిత్యానుసంధేయమైన కీర్తి తప్ప ఇంకొక ఉజ్జీవనోపాయం లేదు.

శ్రీదేశికుల ప్రఖ్యాతిని ఉగ్గడించడం తప్ప ఇంకొక ఉజ్జీవనోపాయం ఏదీ లేదు – అని ఇందులో అంటున్నారు. శ్రీదేశికులు ఎటువంటివారు? అని అంటే–

(ఊనమిల్) – జ్ఞానభక్తివైరాగ్యాలలో దేనిలోనూ ఏ కొఱత లేనివారు. అన్నిటినీ సంపూర్ణంగా కలవారు. **"ఊన"** శబ్దం సంస్కృతపదం. తక్కువ, కొఱత – అని దీని అర్థం. ఈ శబ్దం ఇక్కడ నిర్విశిష్టంగా ప్రయోగింపబడినందువల్ల, ప్రకరణవశాత్తు జ్ఞానభక్తి వైరాగ్యాలలో ఏ లోటు లేకపోవడానికి తెలుపుతుంది. దేశికులు ఇంకా ఎటువంటి వారు? – అని అంటే,

(ఇరామానుశముని తోత్తిరమ్ శెయ్) – శ్రీ రామానుజులను నిత్యం స్తుతిస్తూ ఉంటారు – యతిరాజసప్తతి మొదలైనవానిద్వారా– అని భావం.

(ఐయన్) – ఇది సంస్కృతంలోని ఆర్యశబ్దభవం. సత్పురుషులకు దరి చేరదగిన వారని, దుష్టులకు దూరంగా ఉండేవారనే అర్థాన్ని ఈ పదం ఇస్తుంది. **"ఆరాద్దూర సమీపయోఃʼʼ** అనే నిఘంటువచనంవల్ల **"ఆరాత్"** అనే అవ్యయానికి దూరం అని, సమీపం అని రెండు అర్థాలున్నాయికదా!

(ముని) – ముని అంటే మననశీలుడు. ఎల్లప్పుడు భగవానుని స్వరూపరూప గుణచేష్టితాలను మననం చేసేవారు – అని. సంసారులు అనర్థాన్ని చూచి సహించలేక, వారిని ఉద్ధరించే ఉపాయాన్నిగూర్చి మననం చేసేవారు– అని ఈ పదానికి అర్థం చెప్పవచ్చు. మొదటి వివరణంవల్ల శ్రీరామానుజుల భక్తివైలక్షణ్యం, రెండవ వివరణంవల్ల వారి లోకరక్షణదీక్ష తెలుపబడతాయి. ఇంకా, ఆ శ్రీభాష్యకారులు ఎటువంటి వారు? అని అంటే,

(మానిలత్తోదియ... తూనెఱి కాట్టుమ్ ఇరామానుశముని) ఈ విశాలమైన భూమండలంలో అధ్యయనం చేయబడే పలు శాఖలను కల, **"అనంతా వేదాఃʼʼ** అని అనంతాలుగా కీర్తింపబడే వేదాలచేత, వాటిలోని అర్థాలను వివరించే స్మృతులు, ఇతిహాసాలు, పురాణాలు మొదలైన గ్రంథాలచేత ప్రతిపాదింపబడే చతుర్విధ పురుషార్థాలను అనుగ్రహించే గొప్ప ఉపాయం అయిన శరణాగతిని ప్రకాశింపజేసినవారు శ్రీరామానుజముని. **"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై, తం దేవ మాత్మబుద్ధిప్రసాదం ముముక్షు ర్వైశరణ మహం ప్రపద్యే", "న్యాస ఇతి బ్రహ్మ", "తస్మా న్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుఃʼʼ, "ఓమిత్యాత్మానం యుంజీత"** ఇత్యాదివైదికసూక్తులు వేదంలో శరణాగతిమార్గం ఉపదేశింపబడిందనే విషయాన్ని, **"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మా శుచఃʼʼ, "సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదామ్యేతత్ వ్రతం మమ"** అనే శ్రీకృష్ణ – శ్రీరామ చరమశ్లోకాలు వేదోపబృంహణ గ్రంథాలలో ఈ మార్గం ప్రదర్శింపబడ్డ వైనాన్ని తెలుపుతున్నవి. **"ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన, నా చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి", "తస్మా న్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుఃʼʼ** అనుమొదలైన శ్రుతి, స్మృతి వచనాలు ఈ మార్గంయొక్క వైశిష్ట్యాన్ని, వైలక్షణ్యాన్ని ప్రకటిస్తున్నవి. **"చతుర్విధా**

భజంతే మాం జనా స్సుకృతినోఽర్జున, ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ పురుషర్షభ!" అనే గీతాసూక్తివల్ల ఈ శరణాగతి చతుర్విధపురుషార్థప్రదాయకమని తెలుస్తున్నది. కనుక, ఇటువంటి ప్రమాణాలు ప్రస్తుతప్రయోగానికి అనుగుణంగా **("మామతై మన్నియ", "నళ్ళైకళ్ ఆనదై శెయ్యుమ్", అరుమ్ పొరుళ్ అత్తనైయుమ్", "తూ నెఱి కాట్టుమ్")** అను సంధేయాలు. ఇటువంటి సకలవేద తదుపబృంహణాలలోను, శాస్త్రాలలోను ప్రతిపాదింప బడ్డది, అనర్ఘమైనది, పొందడానికి చాలా అరుదైనది, సకలపురుషార్థ ప్రదాయకమైనది అయిన శరణాగతి అనే పవిత్రమైన ఉపాయాన్ని శ్రీరామానుజముని శరణాగతిగద్యద్వారా పరమకృపతో వ్యక్తం చేసిన విషయాన్ని **"తూనెఱి కాట్టుమ్"** అనే ప్రయోగంద్వారా స్తుతికర్త వ్యక్తం చేశారు. **"తూ"** అనే విశేషణం కూడా ఇక్కడ సాభిప్రాయకమే. **"గీతా మాశ్రిత్య బహవో భూభుజా జనకాదయః, నిర్ధూతకల్మషా లోకే గీతాయాతాః పరంపదమ్"** అని, **"సంవాద మిద మద్భుతమ్ కేశవార్జునయోః పుణ్యమ్"** అని మొదలైన గీతాసూక్తులు స్మరణీయాలు. ఇటువంటి గొప్ప శరణాగతి అనే ఉపాయాన్ని ఉపదేశించిన పరమోదారులైన భగవద్రామానుజమునులను స్తుతించే శ్రీ దేశికుల కీర్తిని **"వాయినాల్ పాడి మనత్తినాల్ శిన్దిక్క"** అనే రీతిలో మనస్సులో భావించి, వాక్కుతో కీర్తించడమే మనకు కర్తవ్యం; ఆ విధంగా చేస్తే మన పూర్వాఘ ఉత్తరాఘాలు అన్నీ **"పోయ పిళ్ళైయుమ్ పుకుతరువా నిన్ఱనవుమ్ తీయినిల్ తూశాగుమ్"** అనే రీతిలో రూపు లేకుండా పోతాయి– అని చెప్పినట్లయింది. **"ఓర్ పుకళ్"** పరిశీలించ దగిన కీర్తి. అంటే– అనుసంధించదగిన కీర్తి అని తాత్పర్యం. **"ఓర్తల్–ఆరాయతల్"**– **"పరిశీలించడం".** రెండవ పాదంలో **"శెప్పుమ్"** అనే పాఠం **"శెయ్యుమ్"** అని మాఱిందని పెద్దల సూక్తి.

4. ఉయ్యుమ్ వకై యిలై ఉత్తరవేదియిల్ వన్దుదిత్త
శెయ్యవళ్ మేవియ శీరరుళాళరై చ్చిన్నై శెయ్యుమ్
మెయ్యవనెన్నై యిరామానుశ నరుళ్ మేవి వాళ్గుమ్
ఐయన్ ఇలఙ్గు తూప్పుల్ పిళ్ళైయాయ్న్ద పొరుళన్ఱియే

ఉత్తర వేదియిల్ = బ్రహ్మచేసిన అశ్వమేధయాగంలోని ఉత్తరవేదిలో, వన్దు ఉదిత్త= వచ్చి అవతరించిన వాడు, శెయ్యవళ్ మేవియ = పెరున్దేవిత్తాయాల్ చేత అభిలషింప బడేవాడు అయిన, శీర్ అరుళాళరై = కల్యాణగుణపూర్తిని కల వరదరాజస్వామిని, శిన్నై శెయ్యుమ్ మెయ్యవన్ = ధ్యానించడమనే సత్యమైన గుణాన్ని కలవారైన, ఎన్నై ఇరామానుశన్ = స్వామి భగవద్రామానుజుల, అరుళ్ = కృపను, మేవి = ఆశ్రయించి,

వాళ్గుమ్, ఐయన్ = ఉజ్జీవించే ఆర్యులై, ఇలఙ్గు = వెలిగే, తూప్పుల్పిళ్ళై = శ్రీదేశికులు, ఆయ్న్ద = విచారించి, నిరూపించిన, పొరుళ్ అన్ఱి = అర్థవిశేషాలు తప్ప, ఉయ్యుమ్ వకై ఇల్లై = ఉజ్జీవించే దారి లేదు.

బ్రహ్మ చేసిన అశ్వమేధయాగంలో ఉత్తరవేదికనుండి ఆవిర్భవించినవాడు, హిరణ్యవర్ణ అయిన పెరున్దేవీతాయార్‌చేత అభిలషింపబడేవాడు, సకలకల్యాణగుణ పూర్తిని కలవాడైన వరదరాజస్వామిని సదా ధ్యానించే సత్యశీలురు, మనకు స్వామి అయిన భగవద్రామానుజుల కృపను ఆశ్రయించి, ఉజ్జీవించిన ఆర్యులు, ప్రకాశించే తూప్పుల్ అగ్రహారంలో అవతరించిన శ్రీదేశికులు చక్కగా విచారించి పల్కిన అర్థవిశేషాలు తప్ప ఇక ఏదీ ఉజ్జీవించే దారి మనకు లేదు.

శ్రీదేశికులు బాగా ఆలోచించి, విచారించి పల్కిన విశేషార్థాలే మనకు రక్షకం; అవి తప్ప వేఱు దేనివల్ల మనకు రక్షణ లభించదు. ఆ దేశికులు ఎటువంటి వారు? అని అంటే – పరమార్థాన్ని సుస్థాపితం చేసిన, మనకు కులనాథుడైన భగవద్రామానుజుల కృపను పొంది ఉజ్జీవించినవారు. **"మెయ్యవన్"** అనే విశేషణాన్ని శ్రీరామానుజులకు అన్వయించాలి. వేదాలను ప్రమాణంగా ఒప్పుకోకుండా వాదించే నాస్తికవాదుల సిద్ధాంతాలను, వేదాలను ప్రమాణాలుగా అంగీకరించినా, వాటికి అపార్థాలను పల్కుతూ వాదించే కుదృష్టి సిద్ధాంతాలను నిరాకరిస్తూ వేదాలలోని యథార్థాన్ని ప్రతిపాదించిన శ్రీరామానుజులను ఈ విశేషణంతో నిర్దేశించడం చాలా అర్థవంతం. వీరి అవతార విశేషమైన శ్రీ వరవరమునులుకూడా **"పొయ్యిలాద మణవాళ మాముని"** అనికీర్తింపబడు తున్నారు కదా.ఇక, శ్రీరామానుజుల వైభవాన్ని తెలిపే ప్రయోగం– **"ఉత్తరవేదియిల్... శిన్నై శెయ్యుమ్"** అనేది బ్రహ్మ చేసిన అశ్వమేధయాగంలో ఉత్తరవేదిలోనుండి **"వాజిమేధే వపాహోమే ధాతు రుత్తరవేదితః, ఉదితాయ హుతాదగ్నేః"** అని దేవరాజ మంగళా శాసనంలో కీర్తింపబడే రీతిలో అవతరించినవాడు,**"హిరణ్యవర్ణామ్", "హిరణ్మ యామ్"** అని కీర్తింపబడే సువర్ణవర్ణ అయిన లక్ష్మీదేవికి ప్రతిరూపం అయిన పెరున్దేవిత్తాయార్‌కు వల్లభుడైన పేరరుళాళన్ అని కీర్తింపబడే వరదరాజస్వామిని ఎల్లప్పుడు ధ్యానించేవారు శ్రీ రామానుజులు. **"తెన్నత్తియూరర్ కళలిలైక్కిళ్ పూణ్డవన్"** అని అముదనార్ ఇరామానుశనూఱ్ఱన్దాదిలో పలికారుకదా! శ్రీరామానుజుల నిత్యారాధనలోని అర్చామూర్తికూడా వరదరాజస్వామే. శ్రీ రామానుజులు శాలక్కిణఱు నుండి తీర్థాన్ని తీసికొని వచ్చి వరదరాజస్వామి ఆరాధన కోసం సమర్పించడం, తిరుక్కచ్చి నమ్బిద్వారా వరదరాజస్వామి అనుగ్రహించిన ఆఱు వార్తలను పొందడం, శ్రీ వరదరాజస్వామి

అనుజ్ఞతోనే తురీయాశ్రమ స్వీకారాన్ని చేయడం– ఇత్యాది సందర్భాలు ప్రకృతంలో స్మరణీయాలు. **(ఉత్తరవేది)**– శ్రీ కాంచీనగరంలోని హస్తిగిరిలో భగవత్సాక్షాత్కారాన్ని కోఱి బ్రహ్మ అశ్వమేధయాగాన్ని చేసినపుడు, ప్రాతఃకాలంలో శ్రీ వరదరాజస్వామి అవతరించిన చోటు ఇది. వరదరాజ పంచాశత్స్తోత్రంలో **"పద్మయోనేః తురగహవన వేద్యామ్"** అని ఈ ఐతిహ్యం ప్రస్తావింపబడింది.

"దృశ్యం మిథ్యా దృష్టి కర్తా చ మిథ్యా దోషో మిథ్యా" (చూడబడే దృశ్యం లేదు, చూచేవాడు లేడు, చూచే దానిలో కన్పడే దోషం లేదు) అని అంటూ ప్రలపించే అన్యమతాలవారి గర్వాన్ని అణచడంకోసం, **"యథార్థం సర్వవిజ్ఞానమ్"** అనే వేద రహస్య వేత్తల సిద్ధాంతాన్ని సుస్థాపితం చేయడంకోసం అవతరించిన శ్రీరామానుజులకు **"మెయ్యవన్"** అనే విశేషణం బహుథా సార్థకం. **"యథాభూతస్వార్థ యతినృపతిసూక్తి ర్విజయతే"** అనే యతిరాజసప్తతిసూక్తి ప్రకృతంలో భావ్యం– అని కాంచీ, ప్ర.భ. అణ్ణస్వామివారి వ్యాఖ్య. మొదటిపాదంలో **"ఉత్తరవేదియుళ్"** అని పాఠాంతరం ఉన్నది.

పలుపలు శాస్త్రాలను అభ్యసించే జ్ఞానం, అవకాశం లేని మనకు వాటి సారార్థాలను శ్రీదేశికులు ఉద్ధరించి చూపిన మహోపకారం ఈ పాశురంలో సూచింపబడింది. భగవద్రామానుజుల, శ్రీదేశికుల ఆరాధనలోని అర్చామూర్తి శ్రీవరదరాజస్వామే. అందువల్లనే **"శీరరుళాళరై చ్చిన్నైశెయ్యుమ్"** అనే ప్రయోగం ఇరువురి విషయంలోను అన్వయిస్తుందని పెద్దల సూక్తి. **"ఇరామానుశ నరుళ్ మేవి వాழుమ్"** అనేప్రయోగం దేశికుల తనియన్‌లోని **"రామానుజదయాపాత్రమ్"** అనే సూక్తిని తలపింపచేస్తుందనికూడా కొందరి వివరణ.

5. అన్రివ్వులకినై యాక్కి అరుమ్ పొరుళ్ నూల్ విరిత్తు
నిన్ఱు తన్నీళ్ పుకழ్ వేజ్గడమామలై మేవి పిన్నుమ్
వెన్ఱి పుకழ్ తిరువేజ్గడనాద నెనుజ్గురువాయ్
నిన్ఱు నికழ్న్ద మణ్‌మేల్ నిన్ఱ నోయ్‌కళ్ తవిర్త్తననే

అన్ఱు = పూర్వం ఒకానొక సమయంలో, ఇ ఉలకిన్ ఆక్కి = ఈ లోకాన్ని సృష్టించిన భగవానుడు (ఆ లోకాలు ఉజ్జీవించడం కోసం), అరుమ్ పొరుళ్ నూల్ విరిత్తు = అమూల్యమైన అర్థాలను కల శాస్త్రాలను వివరంగా ప్రవర్తింపజేసి, తణ్ = చల్లని, నీళ్ పుకழ్= విస్తరించిన కీర్తిని కల, వేజ్గడమ్ మా మలై = శ్రీవేంకటాచలంలో, మేవి నిన్ఱు = అర్చారూపిగా అభిమానించి వేంచేసి ఉండి, పిన్నుమ్ = అంతటితో తృప్తిపడకుండా, వెన్ఱి పుకழ్ = జయాన్ని కీర్తిని కలవారైన, తిరు వేజ్గడ నాదన్ ఎనుమ్ = శ్రీవేంకటనాథులు

అనే, కురువాయ్ = ఆచార్యులుగా, నికழ్న్దు నిన్ఱు = అవతరించి, మణమ్ మేల్ నిన్ఱ = భూమండలంలో ఉన్న, నోయ్‌కళ్ = బాధలను అన్నిటినీ, తవిర్త్తనన్ = లేకుండాజేశారు.

పూర్వం ఒకానొక సమయంలో ఈ లోకాన్ని సృష్టించిన భగవానుడు ఈ లోకాలు ఉజ్జీవించడంకోసం అమూల్యమైన అర్థాలను కల వేదరూపశాస్త్రాన్ని ప్రవర్తింపజేసి, చల్లని గొప్ప కీర్తిని కల శ్రీ వేంకటాద్రిని తన వాసస్థానంగా అభిమానించి నిలచి, అంతటితో తృప్తిపడకుండా, పరమతనిరసనంవల్ల పొందిన గొప్ప కీర్తిని కల వేంకటనాథులనే ఆచార్యులై అవతరించి, ఈ భూమండలంలో ఉండే బాధలను అన్నిటినీ తీర్చాడు.

"పీతకవాై పిరానార్ పిరమకురువాకి వన్ద" (పీతాంబరధారి అయిన స్వామి పరమగురువై వచ్చి) అని అంటూ పెరియాழ్వార్లు పల్కిన రీతిలో సాక్షాత్తు శ్రియఃపతియే దేశికసార్వభౌములుగా అవతరించి లోకాన్ని ఉద్ధరించారు– అనే పరమార్థాన్ని ఈ పాశురం ద్వారా వ్యక్తీకరిస్తున్నారు. **"మేవియ పిన్"** అనే పాఠాంతరం రెండవ పాదం చివర ఉన్నది.

"అన్రివ్వులకినై యాక్కి" అనే ప్రయోగం కృదంతరూపం (క్త్వార్థకం) కాదు. ఇది **"ఎழுవాయ్".** అంటే – కర్తృపదం. పూర్వం ఈ లోకాన్ని సృష్టించిన భగవానుడు అని అర్థం. **"ఆక్కి"** అనే పదంలో **"ఇ"** అనేది కర్తృపదంపై వచ్చిన ప్రత్యయం.

అఖిలనిర్మాణనిపుణుడైన భగవానుడు అమూల్యమైన అర్థాలను కల శాస్త్రాలను ప్రవర్తింపజేసినా తృప్తి పడలేదు. వేంకటాచలం మొదలైన దివ్య దేశాలలో అర్చారూపిగా వేంచేసి ఉన్నా తృప్తి పడలేదు. ఎందుకు? అని అంటే, సదాచార్యుడు లేకపోతే ఈ లోకంలో శాస్త్రాలను తెలిసే అవకాశం లేదు. అర్చావతారాలలో భగవానుని మహిమ తెలిసి అభినివేశాన్ని పొందే అవకాశం లేదు– అని భావం. అయితే మఱి, ఆ స్వామి తన తృప్తికోసం చేసిన పని ఏమి? అని అంటే, ఆ విషయం పాశురం ఉత్తరార్ధంలో తెలుపబడుతున్నది. **"శ్రీమాన్ వేంకటనాథార్యః కవితార్కికకేసరీ, వేదాంతాచార్యవర్యో మే సన్నిధత్తాం సదా హృది"** అని పల్లెలలో, పట్టణాలలో అంతటా కీర్తించేటట్లుగా ఆచార్యశిఖామణి అయిన దేశికుల రూపంలో అవతరించి, ఈ భూలోకంలో జీవులకు కలిగే బాధలనన్నిటినితీర్చాడు. శ్రీదేశికుల మంగళాశాసనస్తుతిలోని **"వేంకటేశావతారోఽయమ్"** అనే శ్లోకం ఈ పాశురంద్వారా వ్యాఖ్యానింపబడింది.

(నోయ్‌కళ్ తవిర్త్తనన్) "పిణి వీయు మాఱు శెయ్‌వాన్ తిరువేజ్గడత్తాయన్" అని తిరువాయ్‌మొழிలో నమ్మాழ్వార్లు పల్కిన రీతిలో శారీరకబాధలను తీరుస్తాడనే

ప్రసిద్ధి వేంకటాచలాధీశునకున్నది. ఆ స్వామి వేంకటనాథులుగా అవతరించిన కాలంలో విషయాన్ని తీర్చిన బాధలు ఆత్మకు సంబంధించినవి అనే గ్రహించాలి. ఇందువల్ల, ఆత్మకు సంబంధించి వచ్చే కామ-క్రోధ-లోభ-మోహ-మద-మాత్సర్యాలనే వ్యాధులను తీర్చిన విషయం ఇక్కడ ప్రస్తుతం. ఈ పాశురం ఇరామానుశనూ*ఱ్ఱ*న్దాదిలోని **"మణ్‌మిశైయోనికళ్"** అనే 41వ పాశురాన్ని తలపిస్తున్నది అని వ్యాఖ్యానాంతరం.

6. విత్తకన్ వేదియన్ వేదాన్తదేశికన్ ఎఝిల్ తూప్పుల్
మెయ్‌త్తవ నుత్తమన్ వేఙ్గడనాదన్ వియన్ కలైకళ్
మొయ్‌త్తిదు నావిన్ ముళ్ళిక్కొడు వాదియర్ మూల నుఱ
క్కైత్తవ నెన్నుఱైత్తేన్ కణ్డిలేన్ ఎన్ కడువినైయే

విత్తకన్ ఎన్ను = ఆశ్చర్యపడతగిన గుణాలను కలవారు అని, వేదియన్ ఎన్ను = వైదికులు అని, వేదాన్త దేశికన్ ఎన్ను = వేదాంతాచార్యులని, ఎఝిల్ తూప్పుల్ మెయ్ తవన్ ఎన్ను = మాకోసం తూప్పుల్ గ్రామంలో అవతరించిన, సత్యమైన తపస్సును కలవారని, ఉత్తమన్ ఎన్ను = ఆచార్యశ్రేష్ఠుడని, వేఙ్గడ నాదన్ ఎన్ను = వేంకటనాథాచార్యుడని, వియన్ = విచిత్రమైన, కలైకళ్ = కళలు అన్నీ, మొయ్‌త్తిడు = సాంద్రంగా ప్రకాశించే, నావిన్ = జిహ్వాయొక్క, ముళ్ళిక్కొడు = ధ్వనితో, వాదియర్ = ప్రతివాదులు, మూలమ్ అఱ = సమూలంగా నశించేటట్లు కైత్తవన్ ఎన్ను = నిర్వహించినవారు అని, ఉరైత్తేన్ = పలికాను. (అంతమాత్రంతో), ఎన్ కడు వినై = నా క్రూర పాపాలను, కణ్డిలేన్= చూడను (కనపడకుండా పోయాయి).

ఆశ్చర్యాన్ని కల్గించే గుణాలను లీలలను కలవారని, వైదికులని, వేదాంతాచార్యులని, మాకోసం తూప్పుల్ అగ్రహారంలో అవతరించిన, సత్యమైన తపస్సును కలవారని, ఆచార్యోత్తములని, వేంకటనాథాచార్యులని, విచిత్రమైన కళలన్నీ సాంద్రంగా ప్రకాశించే జిహ్వాయొక్క ధ్వనితో (శ్రీసూక్తులతో) ప్రతివాదుల వాదాలను నమూలంగా నశించేటట్లు నిర్వహించినవారని అన్నాను. తావన్మాత్రంతో నా క్రూరపాపాలు ఎక్కడికి పోయాయో తెలియదు. అవి నాకెక్కడా కన్పించడం లేదు.

భగవన్నామానుసంధానంచేయగానే అవద్యాలన్నీ తొలగిపోయేటట్లే, మన దేశిక శిఖామణి తిరునామాలను కొన్నిటిని నేను అనుసంధించగానే నా క్రూరప్రాక్తన పాపాలన్నీ రూపుమాసి పోయాయి- అని తమ స్వానుభవసాక్షికం అయిన ఒక విషయాన్ని ప్రబంధకర్త తెలుపుతున్నారు.

శ్రీ దేశికులను గూర్చిన ఏడు తిరునామాలు ఈ పాశురంలో అనుసంధింపబడ్డాయి. 1. అందరూ ఆశ్చర్యపడతగిన జ్ఞానానుష్ఠానాలను కలవారు, 2.వేదవేదాంతతత్వాలను చక్కగా తెలిసినవారు, 3. దానిని నిరూపకంగా వేదాంతదేశికులనే బిరుదుతో భగవానునిచే సత్కరింపబడినవారు. 4. పరంపరగా వైదికశిఖామణులు నివసించే తూప్పుల్ అగ్రహారంలో అవతరించిన గొప్ప తపస్వి, 5. నిస్సమాభ్యధికంగా అందఱికంటే అధికులు, 6. శ్రీ వేంకటేశ్వరుని తీర్థదివసం (బ్రహ్మోత్సవ పరిసమాప్తిదినం) అయిన ఆశ్వయుజ మాసంలోని శ్రవణానక్షత్రంలో అవతరించినందువల్ల వేంకటనాథాచార్యులనే తిరునామాన్ని కలవారు, 7. సర్వతంత్రస్వతంత్రులనే బిరుదును కల్గి ఉండడానికి తగినట్లుగా సకలశాస్త్రాలలోను అతిస్ఫుటంగా మెలిగే జిహ్వాను కలవారై, ఆ జిహ్వానుండి వెలువడే దివ్యగంభీరమధురవాగ్విన్యాసాలతో కుతర్కం చేసేవారి వాదాలను నిర్మూలించిన వారు- అని ఈ విధంగా శ్రీదేశికుల మహిమను ప్రకటించే నామాలను ఉచ్చరించాను. సహృదయంగాకాక, అహృదయంగానే, అనుకోకుండానే వీటిని ఉచ్చరించినంతలోనే నా క్రూరకర్మలన్ని **"వానో! మఱి కడలో! మారుతమో! తీయకమో! కానో! వొరుఙ్గి*ఱ్ఱు*మ్ కణ్డిలమ్, ఆల్!"-** (నా పాపాలన్నీ ఆకాశంలోకి పోయాయా? సముద్రంలోకా! గాలిలోకా! నిప్పులోకా! అరణ్యంలోకా పోయాయి! ఎక్కడా కన్పించలేదే! ఆహా!-) అని ఆళ్వార్లు పల్కిన రీతిలో పోయిన చోటు ఏదో తెలియని రీతిలో పటా పంచలయ్యాయి. అని అంటున్నారు.

పరమతభంగమనే గ్రంథంలో శ్రీదేశికులు పలు అవైదిక - వైదికమతాలలోని అపార్థాలను ఎత్తి చూపుతూ, వాటిని సప్రమాణంగా, సహేతుకంగా నిరసించిన విషయం దీనివల్ల స్మారితం. ఈ పాశురంలో శ్రీదేశికుల తిరునామాలయొక్క గొప్పతనం, పవిత్రత తెలుపబడ్డాయి. ఇరామానుశ నూ*ఱ్ఱ*న్దాదిలోని **"శురక్కుమ్ తిరువుమ్"** అనే 43వ పాశురాన్ని ఈ పాశురం స్మరింపజేస్తున్నది. **"ఎన్ఱన్ కడువినైకళ్ అనైత్తుమ్ నాన్ కణ్డిలనే"** అనే దేశిక సూక్తికూడా ఇక్కడ స్మరణీయం అని వ్యాఖ్యానంతరం.

7. వినైకాళ్! ఉమక్కిని వేఱొరిడమ్ తేడవేణ్డు మెనై
చ్చిన మేవి మున్‌పోల్ శిదైక్కుమ్ వకై యిఙ్గరిదు కణ్ణీర్!
ఎనెనిల్ ఇరామానుశముని యిన్నురై శేరుమ్ తూప్పుల్
పునితర్ ఎన్ పున్ది పుకున్దు తికళ్*ఱ్ఱు*న్దు పొరున్దినరే

వినైకళ్ = ఓ పాపాలలారా!, ఉమక్కు = మీకు, ఇని = ఇకపై, వేఱు ఓర్ ఇడమ్= వేఱొక చోటు, తేడవేణ్డుమ్ = అన్వేషించుకోవాలి, మున్ పోల్ = ఇంతవరకువలె,

శినమ్ మేవి= కోపాన్ని పొంది, ఎనై = నన్ను, శిత్తైక్కుమ్ వకై = నివసించే రీతిని, ఇఙ్గు= ఇక్కడ, అరిదు కణ్డీర్ = దుర్లభమే అవుతుంది, ఎన్ ఎనిల్ = ఎందుకు? అంటే, ఇరా మానుశ ముని= భగవద్రామానుజమునుల, ఇన్ ఉరై శేరుమ్ = మధురవాక్కులను అభ్యసించిన, తూప్పుల్ పునిదన్ = తూప్పుల్‌లో అవతరించిన దేశికులు, ఎన్ పుద్ది = నా బుద్ధిలో, పుకున్ద = ప్రవేశించి, తికழ్న్ద = ప్రకాశించి, పొరున్దినర్ = స్థావరప్రతిష్ఠగా నిలచిఉన్నారు.

ఓ పాపాలలారా! మీరు ఇకపై ఇంకొక చోటును వెదకికోవాలి. ఇంతకుముందు వలె కోపగించుకొని, నన్ను బాధించే తీరు యిక మీకు దుర్లభంసుమా! ఎందుకు? అని అంటే, భగవద్రామానుజుల మధురవాక్కులను అభ్యసించినవారు, తూప్పుల్ అనే అగ్ర హారంలో అవతరించినవారైన శ్రీదేశికులు నా బుద్ధిలో ప్రవేశించి, ప్రకాశించి, స్థావర ప్రతిష్ఠగా నిలచి ఉన్నారు.

"నెయ్క్కుడత్తై ప్పழ్ఱి--" అనే దశకంలో పెరియాழ్వార్లు కర్మలను, బాధలను సంబోధిస్తూ పల్కినట్లే, ఈ పాశురంలోకూడా సంబోధింపబడుతున్నది. ఓ కర్మలారా! మీరు ఇంతవరకు నన్ను ఆక్రమించి, పరిపాలించే రీతిలోనే ఇకపై ఉండడానికి వీలు లేదు సుమా! ఇక మీరు ఇంకొక చోటును అన్వేషించుకోవలసిందే. ఇపుడు నీకు కొత్తగా వచ్చిన గొప్పతనం ఏమి? అని అడుగుతున్నారా? చెబుతున్నాను, వినండి! భగవద్రామా నుజుల దివ్యసూక్తులను నిరంతరం ధ్యానిస్తూ, అనుసంధిస్తూ ఉండేవారు, పరమపవిత్రులు అయిన తూప్పుల్ దేశికులు ఇపుడు నా హృదయంలోపల ప్రవేశించి, స్థిరంగా నిలచి ఉండడంవల్ల ఇక మీరు నాపై అధికారాన్ని చెలాయించలేరు. – అని భావం.

"యత్రాక్షరసంసిద్ధమహాభాగో మహీయతే, న తత్ర సంచరిష్యంతి వ్యాధి దుర్భిక్షత స్కరాः" (అష్టాక్షరీ మంత్రంలో సిద్ధిని కల మహానుభావుడు ఎక్కడ వెలుగుతున్నాడో, అక్కడ వ్యాధులు, దుర్భిక్షం, తస్కరులు సంచరించరు) అనే సూక్తి భావం ఇక్కడ స్మరణీయం. గత పాశురంలో **"కణ్డిలేన్ ఎన్ కదు వినైయే"** అని పల్కి, ఇపుడు ఈ పాశురంలో కర్మలను సంబోధిస్తూ ఈ రీతిలో పల్కడానికి శ్రీ దేశికులకు ప్రసక్తి లేదు కదా! అని సందేహపడవలసిన అవసరం లేదు. ఈ లోకం **"ఇరుళ్ తరు మాఞాలమ్"** (అజ్ఞానప్రదం అయిన విశాలలోకం) కనుక, ఒక విధంగా కర్మలు నశించిపోయినా, తిరిగి అవి అనువర్తించే అవకాశం ఉన్నందున ఈ రీతిలో పల్కడంలో అడ్డు లేదుకదా! ఆழ్వార్ల శ్రీ సూక్తులలోకూడా ఈ విధంగా కన్పించే వచనాలను ప్రాజ్ఞులైన ఆచార్యులు ఈ విధంగానే వివరించడాన్ని గమనించవచ్చు.

ఇక, కర్మలంటే అసలు ఏమి? అనే విషయాన్ని కొంచెం పరామర్శించి చూడాలి. పాపాలు అని అంటూ ఒక మూటగా ఉండే వస్తువు ఏదీ లేదే! భగవానుని చిత్తానికి ఏది అప్రియమో, అదే పాపం. **"యత్తత్ ప్రియం తదిహ పుణ్య మపుణ్య మన్యత్"** అని కూరేశులు పుణ్యపాపాల నిరుక్తిని చేశారు. అందువల్ల, "ఓ కర్మలారా! మీరు ఇక ఇంకొక చోటును వెదకికోవాలి" అని అంటూ ఈ విధంగా పలికే మాటలు ఏ విధంగా పొసగుతాయి? అనే ప్రశ్నకు తావు లేదు. భగవానుని ఎటువంటి అ ప్రీతికి అయినా ఇక మా వద్ద అవకాశం లేదు– అన్నది వివక్షితం. ఈ తాత్పర్యమే ఇటువంటి వాక్యసందర్భాలచేత వ్యక్తం చేయబడుతున్నదని గ్రహించాలి. నిజానికి ఇవి అన్నీ ఉక్తిచమత్కృతులు. "కణ్డీర్" – సంబోధన.

ఈ పాశురం పెరియతిరువన్దాది ప్రబంధంలోని **"ఇఙ్గిలై"** అనే 30వ పాశురాన్ని కూడా తలపిస్తుంది. గడచిన పాశురంలో **"కణ్డిలేన్ ఎన్ కడువినైయే"** అనిపలికి ఇపుడు ఈ పాశురంలో మళ్ళీ పాపాలను ఉద్దేశించి సంబోధిస్తూ పల్కడం వల్ల ఈ సంసారంలో రాబోయే (ఆగామి) పాపాలను ఉద్దేశించి కృతికర్త పలికారని గ్రహించాలి. **"పోయ పిழైయుమ్ పుకుతరువా నిన్ఱనవుమ్"** అని అన్నట్లు పాపాలు రెండు విధాలుకదా! కాబట్టి ఈ రెండు పాశురాలద్వారా శ్రీదేశికులు స్థిరంగా వేంచేసి ఉండే మనస్సును, వారిని కీర్తించే జిహ్వను కలవారి దగ్గరకు పాపాలు చేరవని చెప్పినట్లయినది.

8. పొరున్ది ప్పువితనిల్ పొయ్వాழ్క్కై పూణ్కిన్ఱ పూరియర్కాళ్!
ఇరున్దు నరకినిదర్ కెడుమాఱ్ఱ మఱికిన్ఱిలీర్!
పొరున్దుమ్ పొరుళొన్ఱు కేళీర్ పొఙ్గు మివ్విడర్ క్కడఱ్ఱు
వరున్దాదు తూప్పుల్ మా పూరుడన్ పాదమ్ వణఙ్గుమినే

పువితనిల్ = ఈభూమిలో, పొరున్ది = మనస్సు నిలిచి, పొయ్ వాழ్క్కై = అస్థిరం అయిన ఉజ్జీవనాన్ని, పూణ్కిన్ఱ = పొందుతున్న (ఆరోపించుకొంటున్న), పూరియర్కాళ్ = నీచులారా! ఇరున్దుమ్= (మీరు ఇన్నినాళ్ళు ఇక్కడ) ఉన్నా, నరకిన్ ఇడర్ కెడుమ్ మాఱ్ఱమ్ = నరకదుఃఖం తొలగేటట్లుండే మాటలను, అఱికిన్ఱి వీర్ = తెలిసికోలేక పోతున్నారు, పొరున్దుమ్= తగిన, ఒన్ఱు పొరుళ్ = ఒక విషయాన్ని, కేళీర్ = (చెబుతాను) వినండి, పొఙ్గుమ్ = పొంగే (పైపైకి వృద్ధిచెందే), ఇ ఇడర్ కడఱ్ఱు = ఈ సంసారసాగరానికి, వరున్దాదు = బాధపడకుండా ఉండేటట్లు, తూప్పుల్ మా పూరుడన్= తూప్పుల్‌లో అవతరించిన మహా పురుషులైన దేశికుల, పాదమ్ = శ్రీపాదాలను, వణఙ్గుమిన్ = నమస్కరించండి. (ఇదే నేను చెప్పే విషయం)

ఈ భూమిలోని ఐహికసుఖాలపైనే మనస్సు నిలిపి, అస్థిరమైన జీవనాన్ని ఆశపడే ఓ నీచమానవులారా! మీరు ఇన్నాళ్ళుగా ఇక్కడ ఉన్నా నరకదుఃఖాలు తొలిగే రీతిని తెలిసికోలేకపోతున్నారు. నేను మీకు తగిన విషయాన్ని చెబుతాను. వినండి. పైపైకి పొంగి వచ్చే ఈ సంసారసాగరంవల్ల బాధపడకుండా ఉండేటట్లుగా తూప్పుల్‌లో అవతరించిన మహానుభావులైన దేశికుల శ్రీచరణాలను సేవించండి. ఇదే నేను మీకు ఉపదేశించే విషయం. ఇదే మీ సాంసారిక దుఃఖాలు తొలిగే ఉపాయం.

"మాఱి మాఱి ప్పల పిఱప్పుమ్ పిఱన్దు" (మాఱి మాఱి అనేక జన్మలు ఎత్తి) అనే రీతిలో పలు జాతులలో మాటిమాటికీ మాఱి మాఱి జన్మించి, నశించిపోతూ, నరకాలలో బాధపడడం అనే ఈ దుఃఖాలు తొలగి, నిత్యమైన మోక్షానందం కలగడానికి తగినది ఏది? అని విమర్శించకుండా, ఆ ఉపాయాన్ని తెలియకుండా ఉండే ఓ నీచమానవులారా! ఇంకా ఇంకా ఈ సంసారసాగరంలోనే మీరు దుఃఖించవలసిన అగత్యం లేని ఒక చక్కని ఉపాయం ఉన్నదే! దానిని చెబుతున్నాను వినండి. ఆచార్యశిఖామణి అయిన తూప్పుల్ శ్రీదేశికుల శ్రీ పాదాలలో మీరు మీ శిరస్సును చేర్చడమే ఆ ఉపాయం– అని ఇందులోని సారం. **"పొయ్ వాழ్క్కై"**– అసత్యమైన లౌకికజీవనం. **"మెయ్యిల్ వాழ్క్కైయై మెయ్యెన కొళ్ళుమ్ ఇవ్వైయమ్"** అనే శ్రీకులశేఖరుల శ్రీసూక్తి అనుసంధేయం. **"పూరియర్"**– నీచులు అని అర్థం. **"పేయ్ ప్పిఱవి పుఱియరోడుళ్ళ"** అనే ఇరామానుశ నూ*ఱ్ఱ*న్దాది ప్రయోగంగ్రాహ్యం. **"మా పూరుడన్"**– మహాపురుషుడు. **"కెడుమ్ అ*ఱ్ఱై*"** అనే పాఠాంతరం రెండవ పాదంలో ఉన్నది.

9. వణక్క మొడుక్కమ్ వழక్క మొழుక్కమ్ ఇరక్కమ్ శేరుమ్
ఇణక్క ముఱుక్క మిழుక్కు మழుక్కు మికన్ద నిఱుమ్
కుణక్కుల మోఙ్గు మిరామానుశన్ కుణఙ్కొఱుమ్ తూప్పుల్
అణుక్కనై పిళ్ళైతనై యరణాక అడైపవర్‌క్కే

కుణక్కలమ్ ఓఙ్గుమ్ = సద్గుణరాసులు ప్రకాశించే, ఇరామానుశన్ = భగవద్రామానుజుల, కుణమ్ = కల్యాణ గుణాలను గూర్చి, కూఱుమ్ = (ఎల్లప్పుడు) పలికేవారు, తూప్పుల్ = తూప్పుల్ గ్రామంలో అవతరించినవారు, అణుక్కనై = భక్తులతో కలిసి వర్తించే స్వభావాన్ని కలవారు అయిన, పిళ్ళైతనై = శ్రీదేశికులను, అరణ్ ఆక = శరణంగా, అడైప్పవర్‌క్కు = ఆశ్రయించేవారికి, వణక్కమ్ = వినయం, ఒడుక్కమ్ = లజ్జ, భయాలతో ప్రవర్తించడమనే అణకువ, వழక్కమ్ = సంప్రదాయం, ఒழుక్కమ్ = చక్కని అనుష్ఠానం, ఇరక్కమ్ = ఇతరుల దుఃఖాలను చూచి "అయ్యో" అనే (కరుణా) స్వభావం, శేరుమ్ = కలుగుతాయి, ఇణక్కమ్ = దుష్టసహవాసం, ఉఱుక్కమ్ = నిద్ర, ఒழుక్కుమ్ = పలు రీతులలోని దోషాలు, అழుక్కుమ్ = వీటికి మూలం అయిన మురికి శరీరం, ఇకన్ద నిఱుమ్ = తొలగిపోతాయి.

కల్యాణగుణగణాలు ప్రకాశించే భగవద్రామానుజుల సద్గుణాలను స్తుతించేవారు, తూప్పుల్‌లో అవతరించినవారు, భక్తులతో కలసి మెలిగే సౌలభ్యసౌశీల్యానేగుణాలను కలవారు అయిన శ్రీ దేశికులను శరణంగా ఆశ్రయించినవారికి వినయం, అణకువ, సంప్రదాయం, సదాచారం, ఇతరుల కష్టాలను చూచి "అయ్యో!" అని అనే కారుణ్యం కలుగుతాయి. దుష్టసహవాసం, సోమరితనం, నిద్రవంటి పలు దుర్గుణాలు, వీటికి మూలం అయిన మురికి శరీరం– అన్నీ తొలగిపోతాయి. సదాచార్యుని శ్రీపాదాశ్రయణాన్ని చేస్తే దోషాలన్నీ తొలగిపోతాయి. సద్గుణాలు కలుగుతాయి– అని శాస్త్రాలలో చెప్పబడ్డ రీతిలో, మన దేశికసార్వభౌములను ఆశ్రయిస్తే సకలశుభాలు సమకూడుతాయి. అవద్యాలన్నీ నశిస్తాయి– అని అంటున్నారు. **"అణుక్కన్" "శాయైపోల పాడవల్లార్ తాముమ్ అణుక్కర్‌కళే"** అనే పెరియా*ళ్వా*ర్ల ప్రయోగం ఉదాహరణగా గ్రాహ్యం. కలిసి మెలిసి వర్తించేవాడని అర్థం. పాశురంలోని ప్రాస శ్రవణానందకరం. ఈ పాశురం ఇరామానుశ నూ*ఱ్ఱ*న్దాదిలోని **"పొరున్దియ తేశుమ్"** అనే 32వ పాశురాన్ని అనుసరిస్తున్నది. ఈ పాశురంద్వారా లోకంలో సద్గుణాలు కల్గడానికి, దుర్గుణాలు పోవడానకి వేరొక ఉపాయాన్ని అన్వేషించనక్కరలేదని, శ్రీదేశికుల శ్రీచరణ సంబంధమే దానిని చేస్తుందని చెప్పబడింది. అంతేకాక, ఇందులో కీర్తి, సంపద మొదలైన ఐహికఫలాలను గూర్చి పల్కకుండా, ప్రపన్నునకు కావలసిన అంశాలను ఫలంగా పల్కిన స్వారస్యం గమనీయం.

10. అడైపవర్ తీవినై మా*ఱ్ఱి* యరుళ్‌తరుమ్ తూప్పులైయ!
ఇడర్ తరు మిప్పిఱవి క్కడల్‌తన్నిల్ అమర్న్ద ఎన్నై
కడైయఱ ప్పాశమ్ క*ழ*ఱ్ఱి నిన్ తాళినై కాణుమ్ వణ్ణమ్
ఉడైయవనే! యరుళా యుణర్న్దార్ తఙ్గళ్ కఱ్పకమే!

అడైపవర్ = భక్తుల, తీ వినై = దుష్కర్మలను, మా*ఱ్ఱి* = పోగొట్టి, అరుళ్ తరుమ్= కృపను అనుగ్రహించే, తూప్పుల్ ఐయ = తూప్పుల్ కులంలో అవతరించిన తండ్రీ!, ఉడైయవనే = స్వామీ! ఉణర్న్దార్ తఙ్గళ్ = జ్ఞాతలకు, కఱ్పకమే = కల్పవృక్షమా!, ఇడర్ తరుమ్ = బాధలను (దుఃఖాలను) ఇచ్చే (కల్గించే), ఇ పిఱవి కడల్ తన్నిల్ = ఈ సంసార సాగరంలో, అమర్న్ద = మునిగిన, (మగ్నం అయిన), ఎన్నై = నన్ను, పాశమ్

కడై అఱి కఱ్ఱఱిది= విషయ నంగాలను నవాసనగా తొలగేటట్లు చేసి, నిన్ = అనీ, తాళ్ ఇణై = పాదద్వంద్వాన్ని, కాణుమ్ వణ్ణమ్ = దర్శించే రీతిలో, అరుళాయ్ = అనుగ్రహించాలి.

భక్తుల దుష్కర్మలను పోగొట్టి, అనుగ్రహించే తూప్పుల్ గ్రామంలో అవతరించిన ఓ తండ్రీ! స్వామీ! జ్ఞానులకు కల్పవృక్షంవంటివాడా! దుఃఖాలను కల్గించే ఈ జన్మ సముద్రంలో మునిగిన నన్ను లౌకికవిషయసంబంధాలనుండి పూర్తిగా విడివడేటట్లు చేసి, నీ చరణద్వయిని సేవించ గలిగే తీరును అనుగ్రహించు.

తమను ఆశ్రయించిన వారి పాపాలను అన్నిటినీ నశింపజేసి, తమ కరుణకు లక్ష్యంగా చేసేవారై, జ్ఞానులకు సకలశాస్త్రార్థాలను ప్రసాదించే విషయంలో కల్పవృక్షం వంటివారైనా ఓ దేశికసార్వభౌమా! నాకు తండ్రివంటివాడా! స్వామీ! మీ దాసుణ్ణి అయిన నేను ఈ సంసారసాగరంలో మునిగి, పలు క్లేశాలను అనుభవిస్తున్నాను. ఇదే రీతిలో ఇక ఎన్నాళ్ళు మీరు దూరమై బాధపడగలను? విషయసంగాలను సమూలంగా నశింపజేసి, మీ శ్రీపాదాలనే దాసుడు నిత్యం సేవించేటట్లు అనుగ్రహించరాదా! అని ఆర్తితో ప్రార్థిస్తున్నారు గ్రంథకర్త.

రెండవ పాదంలో **"కడల్ తన్నిల్ అమర్న్ద"** అనే పాఠానికి బదులుగా **"కడల్ వీళ్ న్ద అలమన్ద"** అనే పాఠాంతరం ఉన్నదని కొందరంటారు. **"అలమన్ద"**– బాధపడిన అని అర్థం. **"అలమర్న్ద"** అన్నది అపశబ్దం. **"అమిళ్ న్ద ఎన్నై"** – అనే పాఠాంతరం రెండవపాదం చివర ఉన్నది. అర్థంలో మార్పులేదు.

"ఉణర్న్దార్తజ్ఞళ్ కల్పకమే"– మిమ్ములను చక్కగా తెలిసినవారికి, (లేక) స్వస్వరూపాన్ని తెలిసి ఆశ్రయించినవారికి– అని భావం. లేక, సామాన్యంగా యుక్తాయుక్త విచక్షణాజ్ఞానం కలవారికి కల్పవృక్షంవంటివాడా! అని చెప్పవచ్చు. **"కడైయఱి ప్పాశమ్"**– **"కడైయఱి ప్పాశజ్ఞళ్"** అనే నమ్మాళ్వార్ల శ్రీసూక్తి స్మరణీయం. భగవద్గుణసాగరంలో మునిగేవారు ఆళ్వార్లు అయితే, తాముకూడా భవసాగరంలో మునిగే ఒక విధమైన ఆళ్వార్లమని చమత్కరిస్తున్నారు స్తుతికర్త. గడచిన పాశురంలో శ్రీదేశికుల గొప్పతనాన్ని గూర్చి ఉపదేశించిన స్తుతికర్త ఈ పాశురంనుండి ఆరంభించి పది పాశురాలలో శ్రీదేశికులను సంబోధిస్తూ వారి సన్నిధిలో కొన్ని విన్నపాలను చేస్తున్నారు. ఈ పాశురంలో శరణ్యులై ఉండేవారికి ఆవశ్యకమైన గుణపూర్తి శ్రీదేశికులలో ఉన్నదని కీర్తించి, వారి శ్రీచరణాలలో శరణాగతిని చేయాలని ప్రార్థించారు – అని వ్యాఖ్యానంతరం.

11. కఱ్ఱకమే యెన్ఱు కాశినియోరై క్కతిక్కమాట్టేన్
వెఱ్ఱిడైయే నిన్ఱ వెన్ద వత్తీయిలు మేవమాట్టేన్
పఱ్ఱల కలైవల్ల పావలనే! పత్త రేత్తుమ్ తూప్పుల్
అఱ్ఱుతనే! యరుళాయ్ అడియేనుక్కరుమ్ పొరుళే

పల్ పల్ కలై వల్ల = పలు పలు శాస్త్రాలను అధికరించిన, పావలనే = పండితా!, పత్తర్ ఏత్తుమ్ = భక్తులు స్తుతించే, తూప్పుల్ = తూప్పుల్ గ్రామంలో ఉదయించిన, అఱ్ఱుతనే = ఆశ్చర్యభూతుడా! (నేను), కాశినియోరై = ఈ భూమిలో ఉండే (నీచులైన) మానవులను, కఱ్ఱకమే ఎన్ఱు = కల్పవృక్షమా! అని పల్కి, కతిక్కమాట్టేన్ = స్తోత్రం చేయను, వెఱ్ఱు ఇడై నిన్ఱ = పర్వతంపై నిలచి ఉండి, వెమ్ తవమ్ తీయిలుమ్ = క్రూరమైన తపస్సును చేయడానికి తగిన అగ్నిలోను, మేవమాట్టేన్ = నిలువలేను, అడియేనుక్కు = తమనే, ఆశ్రయించిన నాకు, అరుమ్ పొరుళ్ = అరుదైన అర్థవిశేషాలను, అరుళాయ్ = అనుగ్రహించండి.

పలు పలు శాస్త్రాలను అధికరించిన విద్వద్వరేణ్యా! భక్తులు స్తుతించే, తూప్పుల్ గ్రామంలో ఉదయించిన ఆశ్చర్యకరమైన గుణాలను కలవాడా! నేను ఈ భూమండలంలో ఉండే నీచమానవులను "కల్పవృక్షమా!" అని ఏనాటికీ స్తుతించను. పర్వతంపై చాలా కఠినం అయిన తపస్సును చేయడానికి తగిన పంచాగ్నిలో నిలువలేను. తమనే ఆశ్రయించిన నాకు అరుదైన తత్త్వార్థాలను మీరు అనుగ్రహించాలి.

తమకు ఉపాయోపేయాలు వేఱేమీ లేవు– అనే విషయాన్ని పాశురంలో ముందు సగంలో పల్కి, తమరే నాకు సకలార్థాలను అనుగ్రహించాలి– అని ద్వితీయార్ధంలో ప్రార్థిస్తున్నారు. ఇరామానుశనూఱ్ఱన్దాది అనే ప్రబంధంలో **"నిదియై ప్పొళియుమ్ ముకిలెన్ఱు నీశర్తమ్ వాశల్ పఱ్ఱిత్తుతికత్తులకిల్ తువళ్ కిన్ఱిలేన్ ఇని"** అని అంటూ పల్కిన విషయాన్ని అనుసరించి పూర్వార్ధం రచింపబడింది. దేశికులుకూడా వైరాగ్య పంచకంలో **"క్షోణీకోణశతాంశపాలనకలాదూర్వారగర్వానలక్షుభ్యత్క్షుద్రనరేంద్ర"** ఇత్యాది శ్లోకంలో, **"దురీశ్వరద్వారబహిర్విహర్దికా దురాసికాయై రచితోఽయమంజలిః"** అనే శ్లోకంలోను ఇంచుమించు ఇటువంటి భావాన్నే ప్రకటించారు.

"కతిక్కమాట్టేన్" అనే క్రియారూపంలోని **"కతిక్క"** అన్నది **"కథ"** అనే సంస్కృత ధాతువునుండి పుట్టింది. వర్ణించను– అని ఈ క్రియలోని భావం.

"కాయోడు నీడు కనియుణ్డు వీశు కడుఞ్జాల్ నుకర్న్దు నెడుమ్ కాలమ్ ఐన్దు తీయూడు నిన్ఱ తవమ్ శెయ్యవేణ్డా" అనే తిరుమఙ్గైయాళ్వార్ల శ్రీ సూక్తిని అనుసరిస్తూ

రెండవ పాదం రచింపబడింది. **"వియన్ తవత్తీయిలుమ్"** అనే పాఠం పాశుర లక్షణానికి పొసగదు. గణభంగం వస్తుంది. అక్షరాధిక్యంకూడా ప్రాప్తిస్తుంది. **"వెన్ద వత్తీయిలుమ్"** అన్నదే సరి అయిన పాఠం. **"మేవమాట్టేన్" – "నమ్బుమ్ మేవుమ్ నశైయాకుమ్మే"** అనే తమిళనిఘంటువువచనాన్నిబట్టి, పంచాగ్నిమధ్యలో నిలచి తపస్సును చేయడం మొదలైన ఉపాయాంతరాలను ఆశ్రయించను– అని ప్రకృతంలోని భావం.

లోకంలోని సకలవిద్యలను అధికరించి, భక్తులచే కీర్తింపబడేవారై ఉండే ఓ దేశికశిఖామణీ! మీరే నాకు ఆచార్యులు. తమ కృపచేతనే నాకు సకలార్థాలు లభించాలి– అని ప్రార్థించినట్లయింది. **"అరుమ్ పొరుళ్"** అనేపదానికి మోక్షపురుషార్థమని కూడా అర్థం చెప్పవచ్చు. ఈ పాశురంలోని రెండవపాదం **"కతిక్కు ప్పదఱి"** అనే ఇరామానుశ నూ*ఱ్ఱ*న్దాదిలోని 14 పాశురాన్ని అనుసరిస్తున్నది. **"అఱ్భుతన్"** అనే ప్రయోగం ఈ రెండు అన్దాదులలోను ఉన్నది. సర్వేశ్వరునివలె ఈ ఆచార్యులిద్దరు విచిత్ర శక్తిని కలవారే కదా! లేకపోతే వీరు సంసారులను ఏవిధంగా జీవింపజేయగలరు. అందువల్ల ఈ పాశురంలో కృతికర్త లోకంలోనివారు ఇచ్చే నీచఫలాలోను, కఠిన తపస్సువల్ల పొంద దగిన స్వర్గాది సుఖాలలోను తమకు ఏమాత్రం ఆశలేదనే విషయాన్ని తెల్పి, తద్ద్వారా తమ అన్యఫలాసక్తి సాహిత్యాన్ని పల్కి మోక్షాన్ని పొందడానికి తమకు గల అర్హతను గూర్చి నివేదించి, మోక్షోపాయాన్ని అనుగ్రహించాలని అర్థించారు.

12. పొరుళాన దొన్ఱు మెన్నిఱ్పొరున్దాతు అతువన్ఱి యన్దో!
మరుళే మికుత్తు మఱైయవర్ నల్వ*ఴ్ఱి* మా*ఱ్ఱ*ినిన్ఱేన్**
తెరుళార్ మఱైముడి త్తేశికనే! ఎఴ్గళ్ తూప్పుల్ తేవే!
అరుళాయ్ ఇని ఎనక్కున్నరుళే యన్ఱి యాఱిల్లైయే!

ఎన్నిల్ = నాపట్ల, పొరుళ్ ఆనదు = సాధనం కాదగిన (నాచేతిలో ఉన్న) ద్రవ్యం, ఒన్ఱుమ్ = ఒక్కటికూడా, పొరున్దాదు = పొందికగా లేదు, అదు అన్ఱి = అంతేకాక, మరుళే మికుత్తు = అజ్ఞానమే అతిశయింపబడి, మఱైయవర్ నల్ వ*ఴ్*ఱి = వైదికుల గొప్ప అనుష్ఠానానికి, మా*ఱ్ఱ*ి నిన్ఱేన్ = వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాను, అన్దో = అయ్యో!, తెరుళ్ ఆర్ = స్వచ్ఛమైన జ్ఞానం నిండిన, మఱై ముడి దేశికనే = వేదాంతదేశికస్వామీ! ఎఴ్గళ్ – నాకు ఆశ్రయం అయిన, తూప్పుల్ తేవే = తూప్పుల్ గ్రామంలో అవతరించిన దైవమా! ఇని = ఇంతకు ముందుచెప్పినట్లుగా నేను ఉన్నందున, ఎనక్కు = అకించనుడనైన నాకు, ఉన్ అరుళే అన్ఱి = తమ కరుణ ఒక్కటి తప్ప, ఆఱు = వేఱొక ఉపాయం, ఇల్లై = లేదు (అందువల్ల), అరుళాయ్ = అనుగ్రహించు.

నా విషయంలో ఉపాయభూతమైనది ఏదీ లేదు. ఏ సాధనానుష్ఠానాన్ని చేయని అకించనుడను నేను. అంతేగాక, అజ్ఞానం అతిశయించినందువల్ల వైదికుల అనుష్ఠానాన్ని దేనినీ నేను అనుసరించి అనుష్ఠించలేదు. (అకృత్యకరణ – కృత్యాకరణాలనే దోషాలు రెండు నాలో ఉన్నాయి.) అయ్యో! స్వచ్ఛమైన జ్ఞానాన్ని నిండుగా, మెండుగా కల్గిన వేదాంతదేశికసార్వభౌమా! నాకు ఆశ్రయం అయిన, తూప్పుల్ గ్రామంలో అవతరించిన దైవమా! పైన చెప్పిన రీతిలో ఆకించన్య, అనన్యగతితత్వాలను కల్గినవాడవై నేను ఉన్న తరువాత, నాకు తమ కరుణతప్ప వేఱేమీ ఉపాయం లేదు సుమా! నన్ను అనుగ్రహించండి.

కూరేశుల వరదరాజస్తవంలోని **"అకృతసుకృతకఃసుదుష్కృత్తరఃశుభగుణలవలేశ దేశాతిగఃఽ, అశుభగుణవరస్పృహాప్రాపృతో వరద! ముదయం గతిం త్వాం వృణే"** అనే శ్లోకంయొక్క భావాన్ని ప్రకృతంలోసంవాదంగాస్మరించాలి. కూరేశులు ఈ భావాన్ని వరదరాజస్వామి విషయంలో అనుగ్రహించగా, దానిని దేశికుల విషయంలో స్తుతికర్త అనుసంధించారు. ఈ పాశురంనుండి వరుసగా మూడు పాశురాలద్వారా తమ ఆకించన్యాన్ని కవి వ్యక్తంచేస్తున్నారు.

ప్రపత్తికి ముఖ్యమైన అధికారాలు ఆకించన్యం, అనన్యగతిత్వం– అనేవి, ఇవి రెండూ తమలో గూడు కట్టుకొన్న వైనాన్ని కవి ఇందులో వ్యక్తం చేస్తున్నారు. **"పొరుళాన దొన్ఱుమ్ ఎన్నిఱ్పొరున్దాదు"** అనే ప్రయోగానికి సద్గతిని పొందడానికి సాధనం అయినది ఏదీ ఇంతవరకూ నా దగ్గర పొందికగా లేదు. ఇకపై పొందికగా ఉండే ప్రసక్తి లేదు– అని భావం. **"తత్త్వజ్ఞానాన్మోక్షః"** అని శాస్త్రాలు చెబుతున్నందున జ్ఞానమే ప్రాప్తికి సాధనం. మఱి అది మీకు లేదా? అని అడిగితే, నాకు ఇంకా ఇంకా అజ్ఞానమే అతిశయిస్తున్నది తప్ప, జ్ఞానం అనేది కొంచెంకూడా లేదు సుమా! అని అంటున్నారు.

"మరుళే మికుత్తు" అనే సూక్తిద్వారా జ్ఞానం లేకపోయినా, అనుష్ఠానం అయినా ఉండే అవకాశం ఉన్నదా? అని అంటే, అది కూడా శూన్యం, విపరీతంకూడా– అని అంటున్నారు. **"మఱైయవర్ నల్వ*ఴ్*ఱి మా*ఱ్ఱ*ి నిన్ఱేన్"** అనే ప్రయోగంద్వారా **"కుళిత్తు మూన్ఱనలైయోమ్బు కుఱికొళ్ అన్దణమైతన్నై ఒళిత్తిట్టేన్ ఎన్కణ్ ఇల్లై"** అనే తిరుమాలై ప్రబంధంలోని పాశురంయొక్క భావం ఇక్కడ స్మరణీయం. ఇవి ఏవీ లేకపోయినా, కనీసం "ఇవి ఏవీ లేవే?" అనే అనుతాపమైనా తమకు ఉన్నది అనే విషయాన్ని **"అన్దో!"** అనే పదంద్వారా సూచిస్తున్నారు. ఈ అనుతాపాన్నే ఆలంబనంగా చేసికొని దాసునిపట్ల తమ మనస్సులో దయను చూపించాలి. మీరు కరుణించకపోతే, ఇక మీ దాసుణ్ణి అయిన నేను ఉజ్జీవించే గతి లేనేలేదు సుమా! అని తెలిపినట్లయింది.

"మరుళ్"– ఆంతరతమస్సు, అజ్ఞానం. **"తెరుళ్"**– తేటపడిన జ్ఞానం. **"తేవు"**– దేవత. ఈ అర్థంలోనే **"తే"** అనే పదంకూడా ఉన్నది. ఆ పదంపైన సంబోధనప్రథమా విభక్తి ప్రత్యయం వస్తే **"తే.ఏ = తేవే"** అని అవుతుంది. **"అఱు"** అంటే దారి, ఉపాయం. **"ఆఱిలైయే"** అనే పాఠాంతరం నాల్గవపాదం చివర ఉన్నది. **"నోత్తునోన్బు ఇలేన్ నుణ్ణఱివిలేన్"** ఇత్యాది నమ్మాళ్వార్లపాశురభావాన్ని ప్రకృతిపాశుర భావానికి అనుగుణంగా స్మరించడంలో స్వారస్యం ఉన్నది. **"అతువుమ్ . అన్ది" = "అతువన్ది".** ఇక్కడ ఛందస్సుకు అనుగుణంగా మకార (వర్ణ) లోపం జరిగింది. **(శెయ్యుళ్ వికారం).**

13. ఆఱాక వెణ్ణు మరుఙ్గరుమఞ్ఞానఞ్ఞాతల్ కొణ్డు
వేఱాక నిఱ్కుమ్ విరకెనక్కిలై విరత్తి యిలై
తేఱాదు తిణ్మది శీరార్ కతియిలుమ్ శెమ్పొన్ మేని
మాఱాద తూప్పుల్మాలే! మఱువే నిని నిన్ పదమే

ఆఱు ఆక = ప్రాప్తిసాధనంగా, ఎణ్ణుమ్ = లెక్కపెట్టబడే, అరు = చేయడానికి అరుదైన, కరుమమ్ = కర్మయోగాన్ని, ఞానమ్ = జ్ఞానయోగాన్ని, కాదల్ = భక్తియోగాన్ని, కొణ్డు = కల్గినవాడనై, వేఱు ఆక నిఱ్కుమ్ విరకు = విలక్షణుడై ఉండడానికి తగిన మార్గం, ఎనక్కు ఇలై = నేను ఆర్జించలేదు, విరత్తి ఇలై = వైరాగ్యం కూడా (నాదగ్గర) లేదు, శీర్ ఆర్ కతియిలుమ్ = గొప్పతనాన్ని కల ఉపాయం అయిన ఆచార్యనిష్ఠలోకూడా, తిణ్ మది = దృఢమైన బుద్ధి, తేఱాదు = సిద్ధించలేదు, శెమ్ పొరుళ్ మేని మాఱాద = ఎఱ్ఱని బంగారం వంటి తిరుమేని ఎల్లప్పుడు కాంతి తగ్గకుండా వెలిగే, తూప్పుల్ మాలే = తూప్పుల్‌లో అవతరించిన కులనాథా!, ఇని = ఇక ఇప్పటి నుండి, నిన్ పదమ్ = మీ శ్రీపాదాలను, మఱువేన్ = మఱచిపోను.

మోక్షప్రాప్తికి సాధనంగా లెక్కింపబడేవి, అనుష్ఠించడానికి అరుదైనవి అయిన కర్మయోగాన్ని, జ్ఞానయోగాన్ని, భక్తియోగాన్ని కల్గినవాడనై, విలక్షణుడనై ఉండడానికి తగిన మార్గాన్ని నేను ఆర్జించలేదు. విషయవైరాగ్యంకూడా నాకు లేదు. మహిమ నిండిన ఉపాయం అయిన చరమపర్వనిష్ఠ (ఆచార్యుడే ఉపాయం, ఉపేయం అనే స్థిరమైన నమ్మిక) కూడా లేదు. బంగారు వన్నెను కల్గి, ఎల్లప్పుడూ ప్రకాశించే తిరుమేనిని కల తూప్పుల్‌లో అవతరించిన కులనాథా! ఇక ఇప్పటినుండి మీ శ్రీ చరణాలను మఱువను.

గడచిన 12వ పాశురంలో ప్రతిపాదింపబడ్డ అర్థమే ఇందులో మళ్ళీ విస్తరింప బడుతున్నది. ఇంతవరకు ఈలోకంలో ఉండే సంసారంలో ఒకడనై సంచరించానే తప్ప,

వారికంటే వైలక్షణ్యాన్ని కల్గిన ముముక్షువును కాను. కర్మజ్ఞాన భక్తియోగాలలో నాకు అన్వయం ఉన్నట్లయితే నేను సంసారుల కంటే విలక్షణుడనై ఉండి ఉండేవాడను. అది లేనందువల్ల, **"ఉణ్డియే ఉడైయే ఉకన్దు ఓడుమ్ ఇమ్మణ్ణిలమ్"** అని అన్నట్లు ఆహారనిద్రా భయమైథునాలతో మాత్రమే కాలం గడిపే ఈ సంసారులలో నేను ఒకడనై ఉన్నాను– అని భావం. మిగిలిన అన్నిటిలో ఆశ నశించి, ఉద్దేశ్యవస్తువులో ఒక్కటిలో మాత్రమే ఆశను కల్గి ఉండడంకదా విరక్తి అంటే. **"పరమాత్మని యో రక్తః విరక్తో పరమ్ ఆత్మని"** అని కదాసూక్తి. ప్రపత్తి కూడా ఇదే కదా.

"శీరార్ కతియిలుమ్ తిణ్ మది తేఱాదు" అనే ఈ ప్రయోగానికి పలు రీతుల్లో అర్థాలను చెప్పవచ్చు. **"కతి"** అంటే గతి ఉపాయం. **"శీరార్ కతి"** అంటే చాలా గొప్ప ఉపాయం అని అర్థం. **"గురుణా యోఽభిమన్యేత గురుం వా యోఽభిమన్యతే"** అని స్వగత పరగత స్వీకారాల రూపంలో చెప్పబడ్డ రెండు విధాలైన ఆచార్యాభిమానమే ఇక్కడ ముఖ్యంగా వివక్షితం అని చెప్పవచ్చు. అందులోను **"తిణ్ మది తేఱాదు"**– స్థిరం అయిన, అచంచలం అయిన అధ్యవసాయం లేదు– అని తాత్పర్యం. ఇవి ఏవీ లేకపోతే, ఇక నీ దగ్గర ఏమున్నదో చెప్పు– అని అంటే, తమ దివ్యమంగళవిగ్రహాన్ని, శ్రీ చరణాలను క్షణం అయినా మఱువకుండా ఉండలేని రీతిలో ఈనాటినుండి అలవాటు చేసికోవడం ప్రారంభించాను. ఇది మాత్రమే నా దగ్గర ఉన్నది. దీనినే ఆలంబనంగా చేసికొని నన్ను నీవు కరుణించాలి– అని అంటున్నారు. **"కరుమఞ్ఞానమ్"** అన్నపుడు గణానుసారం ఇకారం ఆమ్రేడితం అయింది. ఈ పాశురంలో కృతికర్త దేశికుల శ్రీ చరణాలు తప్ప తమకు ఇంకొక ఉపాయం లేదని వ్యక్తంచేశాడు.

14. నిన్ పదమ్ తన్నిలుమ్ నేరే యెనక్కిలై యన్బు కణ్డాయ్
నిన్పద మొన్టియ అన్బరిలున్నేశ మిలై యన్దో!
ఎన్ పడి కణ్డిని ఎన్పయనేదమిల్ తూప్పులెన్దాయ్!
ఉన్పడియే యరుళాలుదవాయ్ ఎనక్కున్నరుళే

ఏదమ్ ఇల్ = ఏవిధమైన దోషం లేని, తూప్పుల్ ఎన్దాయ్ = తూప్పుల్‌లోని దేశిక ప్రవరా! ఎనక్కు = దాసుడనైన నాకు, నిన్ పదమ్ తన్నిలుమ్ = తమ శ్రీపాదాలలోను, నేరే అన్బు = ఋజువైన భక్తి, ఇలై కణ్డాయ్ = లేదు సుమా!, నిన్ పదమ్ = తమ శ్రీపాదాలను, ఒన్టియ = ఆశ్రయించిన, అన్బరిలుమ్ = భక్తులపట్ల కూడా, నేశమ్ ఇలై = భక్తి లేదు, అన్దో = అయ్యో!, ఎన్ పడికణ్డు = ఇటువంటి రీతిని ప్రకృతిని ఆలోచించి

చూచినందువల్ల, ఇని ఎన్ పయన్ = ఇక ఏమి ఫలం?, ఉన్అరుళ్ = తమరు కృపజేసే రీతిలోనే, ఉన్ అరుళ్ = తమ కృపను, ఉదవాయ్ = సహకరించాలి.

ఏ విధమైన దోషం లేని, తూప్పుల్‌లో అవతరించిన నా తండ్రీ! మీ దాసుణ్ణి అయిన నాకు తమ శ్రీ చరణాలలో ఋజువైన భక్తి లేదుసుమా! అంతే కాదు, మీ శ్రీ పాదాలను ఆశ్రయించిన మహనీయులపట్ల కూడా స్నేహం లేదు. అయ్యో! ఇటువంటి నా స్థితిని చూచినందువల్ల ఏం ప్రయోజనం? తమరు మీ నిర్హేతుకకృపతోనే నన్ను అనుగ్రహించాలి.

మీ దాసుణ్ణి అయిన నాకు మీ శ్రీ పాదాలలో ఋజువైన భక్తి లేదు. తమను ఆశ్రయించినవారి విషయంలోను భక్తి లేదు. ఈ రీతిలో ఉండే నన్ను చూస్తే నాపై మీరు. దయ చూపడానికి తగిన హేతువు ఏదీ లేదు. అందువల్ల నేను దయచూప తగినవాడను కాను– అని మీరు భావించకూడదు. ఇక మఱి నన్ను ఏం చేయమంటావు? అని అంటే, తమకే స్వంతం, సహజం అయిన కరుణ ఒకటి ఉన్నదే! దానిని దాసునిపైన ప్రసరింపజేసి, రక్షించండి చాలు– అని అంటున్నారు. **"కణ్డాయ్"** –సంబోధన. **"అన్బరిలున్నేశమ్"** – ఛందస్సుకు అనుగుణంగా నకారం ఆగ్రేడితమైనది. **(శెయ్యుళ్ వికారం).** ఈ పాశురంలో కృతికర్త శ్రీదేశికులే ఉపయాంతర స్థానంలో నలచి తమకు ఫలాన్ని ప్రసాదించమని ప్రార్థించాడు. వీరికి సిద్ధోపాయంకూడా శ్రీదేశికులే కదా – అని వ్యాఖ్యానాంతరం.

15. ఉన్నరుళన్ఱి ఎనక్కొరు నన్ఱుమిల్లై యిన్మైయినాల్
ఎన్నిరు వల్ వినై నీయే విలక్కి యిదఱ్కురుతి
మన్నియ నన్ఱిరుమన్దిర మోదుమ్ పొరుళ్ నిలైయే
పొన్నరుళాల్ అరుళాయ్ పుకழ్ తూప్పుల్ కులవిళక్కే!

పుకழ్ = పలుమార్లు కీర్తింపబడ్డ, తూప్పుల్ కులమ్ విళక్కే = తూప్పుల్ గ్రామానికి దీపంగా అవతరించిన దేశికప్రవరా! ఉన్ అరుళ్ అన్ఱి = తమ కరుణ తప్ప, ఒరు నల్ తుణై = వేఱొక చక్కని ఉపాయం, ఎనక్కు ఇల్మైయినాల్ = దాసునకు లేనందువల్ల, నీయే = తమరే, ఇదమ్ కరుది = (దాసునకు తగిన) హితాన్ని చింతించి, ఎన్ = నా, ఇరు వల్ వినై = పుణ్యపాపరూపాలైన రెండు క్రూరకర్మలను, విలక్కి = పోగొట్టి, మన్నియ= ఆత్మస్వరూపానికి ఉచితమైనదై, నల్ = విలక్షణమై, తిరు మన్దిరమ్ ఓదుమ్ = అష్టాక్షరీ మహామంత్రంచేత తెలుపబడ్డ, పొరుళ్ నిలైయే = పురుషార్థనిష్ఠనే, పొన్ అరుళాల్ = గొప్ప కరుణతో, అరుళాయ్ = సృష్టించి, అనుగ్రహించాలి.

పలుమార్లు కీర్తింపబడే, తూప్పుల్ కులానికి అద్వితీయమైన దీపమా! దేశికప్రవరా! మీ కరుణ తప్ప నాకు తగిన ఉపాయం ఏదీ లేదు. అందువల్ల దాసుణ్ణి అయిన నాకు తగిన ఉపాయం ఏదో ఆలోచించి మీరే నిర్ణయించి అనుగ్రహించండి. పుణ్యపాపాల రూపంలో ఉండే రెండు విధాలైన బలమైన నా ప్రాక్తనకర్మలను సమూలంగా పోగొట్టి, ఆత్మస్వరూపానికి ఉచితమైనది, విలక్షణం అయినది, అష్టాక్షరమహామంత్రంచేత తెలుపబడినది అయిన ఉత్తమపురుషార్థ నిష్ఠనే గొప్ప కరుణతో అనుగ్రహించండి.

"కైవాయ్ తున్బమ్ కైయాదొழிవాయ్ కైకణ్ మన్ఱిలేన్" (నా దుఃఖాన్ని నీవు తీర్చినా తీర్చకపోయినా సరే, నాకు నీవు తప్ప ఇంకొక రక్షకుడు లేడు) అనే రీతిలో నన్ను మీరు అనుగ్రహించినా, ఆగ్రహించినా, పాలముంచినా, నీట ముంచినా, తమను విడచి ఇంకొకరి వాకిటిగడప దగ్గరకు పోయి నిలచి యాచించేవాడను కాను. తమ నిర్హేతుకకరుణనే నమ్మినవాడను తప్ప, వేఱు దేనినీ రక్షకంగా కలవాడను కాను. అందువల్ల, నా స్వరూపానికి ఏది హితమో? ఉచితమో? దానిని మీరే నిష్కరించాలి. బంగారు సంకెలవంటి పుణ్యాన్ని, ఇనుపసంకెలవంటి పాపాన్ని మీరే తొలగించి, అష్టాక్షరీ మంత్రపరమతాత్పర్యం అయిన, శేషత్వపరాకాష్ఠ అయిన భాగవతశేషత్వంలో నేను స్థిరంగా నిలచి ఉండేటట్లుగా అనుగ్రహించండి– అని ప్రార్థిస్తున్నారు.

"మన్ఱిల్లామ్ పేశిలుమ్ నిన్ తిరువెట్టెழுత్తుమ్ కన్ఱు నాన్ ఉన్ఱన్ అడియార్క్కడిమై" అని భాగవతశేషత్వమే అష్టాక్షరీ మంత్రార్థసారమని తిరుమఙ్గై యాழ్వార్లు అనుగ్రహించారు. శ్రీదేశికులు ఈ భావాన్ని మనస్సులో పెట్టుకొని, ఆழ్వార్లు స్పష్టంగా చెప్పిన అంశాన్ని సూచిస్తూ – **"మన్నియ నల్ తిరుమన్దిర మోదుమ్ పొరుళ్ నిలైయే"** అని అన్నారు. ప్రకృతపాశురం ఈ రెండిటిని ఆధారంగా చేసికొని, తద్వివరణంగా సాగింది.

అష్టాక్షరివల్ల శాబ్దంగా స్ఫురించే భగవచ్ఛేషత్వాన్ని ఈ పాశురంలో ప్రార్థించి, దాని పరమతాత్పర్యం అయిన భాగవతశేషత్వాన్ని పై పాశురంలో వేడుతున్నారని కొందరు భావించారు. రాబోయే పాశురంలో (16) భగవచ్ఛేషత్వం, భాగవతశేషత్వం రెండూ ప్రార్థింపబడినందువల్ల ఈ రెండూ, ఈ పాశురంలోకూడా సంగ్రహంగా తెలుపబడ్డా యనికూడా చెప్పవచ్చు. **"అష్టాక్షరాఖ్యమనురాజపదత్రయార్థనిష్ఠాం మమాఽత్ర వితర"** అనే ఆచార్యవర్యసూక్తి ఇచట స్మరణీయం.

స్వరూపనిష్ఠయొక్క లక్షణాలు – (1) ఇతరులు తనను అవమానిస్తే అది తన ఆత్మస్వరూపానికి విరుద్ధం కాదని తలచి బాధపడకపోవడం, (2) తనను అవమానించి

పాపాన్ని మూటకట్టుకునేవారిపట్ల దయచూపించడం, (3) తాను భావించవలసిన తన దోషాలనుగూర్చి పల్కి వాటిని తనను స్మరింపచేసినందుకు వారిపట్ల కృతజ్ఞతను చూపడం, (4) ఇతరులు భగవానుని చేతనే ప్రేరేపింపబడి తనను అవమానించారని తలచి, వారిపట్ల మనస్సులో ద్వేషభావాన్ని కలిగిఉండకపోవడం, (5) తన దోషాలను ఇతరులు వ్యక్తంచేస్తే తనపాపం కొంత తగ్గుతున్నదని సంతోషపడడం – మొదలైనవి.

ఉపాయనిష్ఠయొక్క లక్షణాలు : (1) సర్వేశ్వరుడే గతియని భావించడం, (2) మరణం సంభవించినా దానిని అతిథిగా భావించి ఆహ్వానించడం, (3) భగవానుడు రక్షకుడనే ధైర్యంతో మనస్సులో ఊరటను కలిగిఉండడం, (4) భరన్యాసాన్ని చేసిన తరువాత ఇక ఏప్రయత్నాన్ని చేయకపోవడం, (5) అనిష్ఠ నివారణ – ఇష్ట ప్రాపణాలు భగవానుని బాధ్యత అని భావించడం – మొదలైనవి.

పురుషార్థ నిష్ఠయొక్క లక్షణాలు : (1) తన శరీర పోషణను గూర్చి చింతవిడచి, అన్నీ భగవత్సంకల్పానుసారం జరుగుతాయని నమ్మి, శాస్త్రాలచేత నిషేధింపబడని భోగాలను తన ప్రయత్నంలేకుండా తమకు తామే అవి లభిస్తే, తమ కర్మ కొంత తీరుతుందని తలచి వాటిని అడ్డుకోకుండా అనుభవించడం, (2) సుఖం కలిగితే ఆనందం కష్టం కలిగితే దుఃఖం పొందకుండా, మహోఫలమైన భగవత్కైంకర్యంలో ఆసక్తిని, ఆతురతను కల్గిఉండడం, (3) భగవదనుభావాన్ని పొందడంకోసం త్వరపడడం – మొదలైనవి.

"ఇరు వల్ వినై"– "తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్య ముపైతి" అని ఉపనిషత్తు వచించింది. **"శార్న్ద ఇరు వల్ వినైకళ్ శరిత్తు మాయప్ఱ్ఱఱుత్తు తీర్న్దు తన్పాల్ మనమ్ వైక్క"** అని ద్రావిడీబ్రహ్మసంహిత పల్కింది. **"ముక్తః స్వయం సుకృతదుష్కృతశృంఖలాభ్యామ్"** అని శ్రీదేశిక చరణుల దివ్యసూక్తి. **"హితమ్"** అనే సంస్కృతపదం **"ఇదమ్"**గా మారింది. **"పుకళ్ తూప్పుల్"**అని, **"పుకళ్ త్తూప్పుల్"** అని పాఠాంతరాలు. ముందు పాఠంలో **"పుకళ్"** అనేది వినైత్తొకై. కృదంతరూపం. తరువాతి పాఠంలో విశేషణం. కీర్తిని కల్గిన – అని అర్థం.

"తాయ్ నినైన్ద కన్ఱేయొక్క" అనే తిరుమజ్ఞై ఆళ్వార్ల పాశురాన్ని, **"యన్మన్యసే మమ హితం తదుపాదీథాఃా"** అని దేశికుల సూక్తిని అనుసరిస్తూ తమ హితాన్ని గూర్చి చింతించమని శ్రీదేశికులనే కృతికర్త ప్రార్థించిన వైనం గమనించదగినది.

16. విళక్కాగి వేఙ్గడ వెఱ్పినిల్ వాళ్ముమ్ విరై మలరాళ్
వళక్కాదల్ కొణ్డు ఉత్తైమార్బన్ తిఱత్తు మునదడియార్

తుళక్కాద విల్లవర్ తఙ్గళ్ తిఱత్తిలుమ్ తూయ్మై యెణ్ణి
క్కళక్కాదల్ శెయ్యుమ్ నిలైకడియాయ్ తూప్పుఱ్ఱావలనే!

తూప్పుల్ కావలనే = తూప్పుల్ గ్రామంలో అవతరించిన రక్షకా! వేఙ్గడమ్ వెఱ్పినిల్= శ్రీవేంకటాచలంలో, విళక్కు ఆకి వాళ్ముమ్ = దీపంవలె ప్రకాశించేవాడు, విరై మలరాళ్= పరిమళం నిండుగా ఉండే తామరపూవులో అవతరించిన లక్ష్మీదేవి, వళమ్ కాదల్ కొణ్డు = గొప్ప ఆశతో, ఉత్తై = నిత్యవాసం చేసే, మార్బన్ = వక్షఃస్థలాన్ని కలవాడైన భగవానుని, తిఱత్తుమ్ = విషయంలోను, తుళమ్ కాదల్ ఇల్లవర్ = చంచలం అయిన, భక్తి లేని వారైన, ఉనదు అడియార్ తిఱత్తిలుమ్ = తమ భక్తుల విషయంలోను, తూయ్మై ఎణ్ణి = పరిశుద్ధం అయిన భావనతోనే తలచి, కళమ్ కాదల్ శెయ్యుమ్ నిలై కడియాయ్ = దొంగ భక్తిని నేను కల్గి ఉండకుండా ఉండేటట్లు అనుగ్రహించాలి.

తూప్పుల్ గ్రామంలో అవతరించిన, రక్షకుడవైన స్వామీ! శ్రీవేంకటాచలంలో అద్వితీయదీపంగా ప్రకాశించేవాడు, పరిమళం నిండుగా ఉండే తామరపూవులో అవతరించిన లక్ష్మీదేవి ఎంతో ఆశతో నిత్యవాసం చేసే వక్షఃస్థలాన్ని కలవాడు అయిన భగవానుని విషయంలోను, చంచలం అయిన భక్తిని లేనివారైన తమ (మీ) భక్తుల విషయంలోనూ పరిశుద్ధమైన భావనను కల్గి ఉండి, అసత్యమైన భక్తిని కలవాణ్ణి కాకుండా ఉండే స్థితిని నాపట్ల నీవు అనుగ్రహించాలి.

"వేదార్ తిరువేఙ్గడమ్ మేయ విళక్కే" అనే తిరుమజ్ఞై ఆళ్వార్ల పాశురాన్ని అనుసరిస్తూ ఇందులో శ్రీ వేంకటేశ్వరుడు తిరుమల కొండపై దీపంగా స్తుతింపబడ్డాడు. తిరుమల శిఖరాలపై దేదీప్యమానంగా ప్రకాశిస్తూ **"అకలకిల్లేన్ ఇఱైయు మెన్ఱు అలర్మేల్ మఙ్గై యుఱైమార్బన్"**గా విలసిల్లే భగవానుని విషయంలో, తమ (దేశికుల) శ్రీచరణాల విషయంలో స్థిరమైన భక్తిప్రకర్షను కల మహాత్ములపట్ల దాసుడు పరిశుద్ధం అయిన భావనను చేసి, కపట భక్తి లేకుండా ఉండేటట్లు అనుగ్రహించాలని ఇందులో ప్రార్థించినట్లయింది.

ఈ పాశురంలో భగవత్కైంకర్యం, భాగవత కైంకర్యం తమకు లభించేటట్లు చేయమని కృతికర్త ప్రార్థించడం వల్ల తిరుమత్రం తెలిపే పురుషార్థ నిష్ఠను వేడినట్లైనది. ఇక్కడ ప్రకృతంలో శ్రీదేశికుల భక్తిని ప్రార్థించకపోవడం కారణం – శ్రీవేంకటేశ్వరుని యొక్క అవతారవిశేషం అయిన శ్రీదేశికులను ప్రత్యేకంగా వేఱువ్యక్తిగా భావించనక్కర లేదనే ఉద్దేశ్యంతో. **"తూయ్మై ఎణ్ణి"** అనేటపుడు **"కాతల్"** అనే పదాన్ని అధ్యాహరించుకొని అర్థాన్ని చెప్పుకోవాలి – అని వ్యాఖ్యానాంతరం.

"వెఱ్ఱు"- కొండ. **"విరై"** - పరిమళం. **"పళమ్"** - గొప్పతనం. **"కళమ్"** - కళ్ళమనే శబ్దం ఛందోనుగుణంగా అక్షరసంకోచాన్ని పొందింది. తెలుగులో **'కల్ల'**గా మాఱింది. **"కావలన్"** - కావలి కాచేవాడు. రక్షకుడని భావం.

17. కావలన్ ఎఙ్గళ్ కిడామ్బిక్కులపది యప్పుళార్తమ్
తేమలర్ చ్చేవడి శేర్న్ద పణిన్దవర్ తమ్మురుళాల్
నా వలరుమ్ తెన్ వడమొళి నల్పొరుళ్ పెఱ్ఱ నమ్బి
క్కావల తూప్పుఱ్ఱులత్తరశే! ఎమ్మై కాత్తరుళే

ఎఙ్గళ్ కావలన్ = మాకు రక్షకులు, కిడామ్బి కులపతి = కిడాంబికులంలో గొప్పవారు అయిన, అప్పుళార్తమ్ = అప్పుళ్ళార్‌యొక్క, తేన్ మలర్ శే అడి = తేనె స్రవించే తామర పూవువంటి ఎఱ్ఱని శ్రీపాదాలను, శేర్న్ద పణిన్ద = చక్కగా చేరి ఆశ్రయించి, అవర్‌తమ్ అరుళాల్ = వారి కరుణచేత, నా అలరుమ్ = జిహ్వాలో వికసించే, తెన్ మొళి = ద్రావిడ ప్రబంధాలు, వడ మొళి = సంస్కృత శాస్త్రాలు - అనే వీటియొక్క, నల్ పొరుళ్ = గొప్ప అర్థాలను, పెఱ్ఱ = అధికరించిన, నమ్బి = గుణపూర్ణా!, కాదల్= (అందఱికీ) రక్షకా! తూప్పుల్ కులత్తు అరశే = తూర్పుల్ కులానికి నాయకా!, ఎమ్మై = దాసులమైన మమ్ములను, కాత్తరుళ్ = కాపాడాలి.

మాకు రక్షకులు, కిడాంబికులంలో అవతరించిన మహనీయులు అయిన అప్పుళ్ళార్‌యొక్క తేనె స్రవించే తామరపూవువంటి శ్రీ చరణాలను ఆశ్రయించి, సేవించి, వారి కరుణవల్ల ద్రావిడప్రబంధాలలోని, సంస్కృతవేదాలలోని పరమార్థాలను అధికరించిన గుణపూర్ణా! మా రక్షకా! తూప్పుల్ వంశానికి నాయకా! మీ దాసులమైన మమ్ములను కాపాడాలి.

శ్రీదేశికులు హయగ్రీవస్వామిని ఉపాసించి, జ్ఞానాన్ని పొందారు తప్ప, ఆచార్యకుల వాసాన్ని చేసి, శాస్త్రాలను అధికరించినవారు కాదని భావించేవారికి సమాధానంగా ఈ పాశురం రచింపబడింది. **"రామానుజార్యాదాత్రేయాత్ మాతులాత్ సకలాః కలాః అవాప్య వృద్ధిం గమితః"** అనే దేశికమంగళాశాసనసూక్తి స్మరణీయం.

కిడాంబి కులతిలకులు, తమకు మేనమామ, సకలకళావల్లభులు అయిన ఆత్రేయ రామానుజాచార్యులవారి శ్రీపాద సన్నిధిలో పలుమార్లు పరిచర్య చేసి, వారి పరమకృప వల్ల ఉభయవేదవేదాంతాలను, వేదాంగాలను అధికరించి, వాటిలోని పరమార్థాలను గ్రహించి ఈలోకానికి రక్షకులుగా ఉండే దేశికసార్వభౌమా! మమ్ములను మీరు రక్షించాలి-

అని అన్నట్లయింది - **"నా వలరుమ్"** - అనే ప్రయోగానికి అనుగుణంగా తిరువాయ్ మొళిలోని **"నావినుళ్ నిన్ఱ మలరుమ్ ఞానక్కలైకళే"** అనే తిరువాయ్ మొళి పాశురాన్ని స్మరించాలి. పూర్వం ఆఱవ పాశురంలో **"వియన్‌కలైకళ్ మొయ్‌త్తిడుమ్"** అని చెప్పబడ్డ శ్రీదేశికుల జ్ఞానం, ప్రవచనశక్తి, ఆచార్య కటాక్షంలో వచ్చినవి అని ఈ పాశురం తెల్పుతున్నది. శ్రీదేశికులు ఆచార్య గుణపూర్తిని కలవారై ఉన్నట్లే, శిష్యగుణపూర్తిని కల్గిఉండడం, ఈ కృతికర్తకు ప్రాచార్యులైన అప్పుళ్ళార్ పట్ల గల భక్త్యతిశయం ఈ పాశురంలో సూచింపబడ్డాయి - అని వ్యాఖ్యానాంతరం.

18. అరుళ్ తరు మారణదేశికనే! తూప్పులారముదే!
వరు కవితార్క్కిక శిఙ్గమే! వాదియర్ వాళ్‌వు అఱుత్తాయ్
ఇరు కైయుమ్ కూప్పి యురైక్కు మివ్విణ్ణప్ప మొన్ఱు కేళాయ్!
ఉరువ వెనక్కరుళా యెణ్ణు ముళ్ళ ముత తొణ్డరైయే

అరుళ్ తరుమ్ = దానునివంటివారి విషయంలో కృపను చేసేవారైన, ఆరణ దేశికనే = వేదాంతదేశికా!, తూప్పుల్ ఆర్ = తూప్పుల్ కులంలో అమరిన, అముదే = అమృతమా!, వరు = (మాకోసం) ఉదయించిన, కవితార్క్కికఙ్గమే = కవితార్కిక సింహమనే బిరుదును పొందిన స్వామీ!, వాదియర్ = దుర్వాదం చేసేవారియొక్క, వాళ్‌వు = ఉజ్జీవనాన్ని, అఱుత్తాయ్ = పోగొట్టినవాడా!, (తమ సన్నిధిలో) ఇరు కైయుమ్ కూప్పి= రెండుచేతులను జోడించి, ఉరైక్కుమ్ = (దాసుడు) పలికే, ఒన్ఱు ఇవ్విణ్ణప్పమ్ = ఈ ఒక విజ్ఞాపనాన్ని, కేళాయ్ = వినాలి. (అని ఏమంటే), ఉన్ తొణ్డరైయే = తమ దాసులనే, ఎణ్ణుమ్ ఉళ్ళమ్ = చింతించే మనస్సును, ఎనక్కు = నాకు, ఉరువ = స్థిరంగా, అరుళాయ్ = అనుగ్రహించు.

దానునివంటివారి విషయంలో అనుగ్రహించే వేదాంతదేశికా! తూప్పుల్ కులంలో ఉద్భవించిన అపర్యాప్తామృతమా! మాకోసం ఉదయించిన ఓ కవితార్కికసింహమా! దుర్వాదాలను చేసేవారికి ఉజ్జీవనాన్ని లేకుండా చేసినవాడా! తమ సన్నిధిలో రెండు చేతులను జోడించి దాసుడు పలికే ఈ విన్నపాన్ని ఆలకించండి. అది ఏమంటే మీ దాసులనే నిరంతరం నేను మనస్సులో ఆరాధించేటట్లుగా నన్ను కటాక్షించండి.

ఇరామానుశనూఱ్ఱన్దాది ప్రబంధంలోని **"శొల్లువదు ఒన్ఱుణ్డు ఉన్ తొణ్డర్‌కట్కే అన్బుఱ్ఱు ఇరుక్కుమ్బడి ఎన్నై ఆక్కి అఙ్గాట్పడుత్తే"** అనే ప్రయోగాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకృతపాశురం రచింప బడింది. భగవద్రామానుజుల విషయంలో అముదనార్ ఆశపడిన ఫలాన్ని వీరు దేశికుల విషయంలో అభిలషిస్తున్నారు.

దీనుల విషయంలో దయను చూపడమే స్వభావంగా కల్గిన ఓ దేశికశిఖామణీ! మీరు కవితార్కికసింహమనే బిరుదును పొంది, **"తళ్ళ చ్చమణరుమ్ శాక్కియ ప్పేయ్ కళుమ్ తాళ్శడైయోన్ శొల్ కత్తు శోమ్బరుమ్ శూనియవాదరుమ్ నాన్మతైయుమ్ నిళ్ళ క్కుఱుమ్బు శెయ్ నీశనర్ మాణ్డనర్ నీళ్నిలత్తే"** అనే రీతిలో మీరు ఈ లోకానికి మహోపకారం చేయడం గొప్పకాదు సుమా! తమపట్లనే కాక, తమ భక్తులపట్లకూడా దాసుడు ఎప్పుడూ స్థిరమైన భక్తిని కల్గి ఉండేటట్లుగా అనుగ్రహిస్తే, అదే నాకు గొప్ప ఉపకారం అవుతుంది. ఈ విన్నపాన్ని దాసుడు సాంజలిబంధంగా చేస్తున్నాడు. దీనిని మనస్సులో భావించి అనుగ్రహించాలి– అని అంటున్నారు.

"ఆరణమ్"– అనే పదం వేదంలోని ఒక భాగానికి విశేషవాచకంగా ప్రయోగింప బడినట్లే, వేదానికికూడా ఇది వాచకమే. **"ఆరణనూల్ వళ్ళిచ్చెవ్వై"**– చాలా కాలం ఉండేటట్లుగా– అని అర్థం. చివరి పాదంలో **"ఉన్నముళ్ళమ్"** అనే పాఠాంతరం ఉన్నదని అంటారు. అర్థంలో భేదం లేదు. ప్రాసలోని సుభగత్వం దీనివల్ల అతిశయిస్తుంది. **"ఎఙ్గళ్ తూప్పుల్తేవే!"** అని అనే పాఠాంతరం మొదటిపాదం చివర ఉన్నది.

ఇరామానుశనూఱ్ఱన్దాదిలోని **"ఉన్తొణ్డర్కట్కే అన్బుఱ్ఱిరుక్కుమ్బడి ఎన్నై యాక్కి అఙ్గాట్పడుత్తే"** అని ప్రార్థించినట్లే ఇక్కడకూడా **"ఎనక్కరుళాయ్ ఎణ్ణముళ్ళముమ్ తొణ్డరైయే"** అని పురుషార్థ నిష్ఠను ప్రార్థించారు. నమ్మాళ్వార్లు తిరువిరుత్త ప్రబంధంలో **"మెయ్న్నిన్ఱ కేట్టరుళాయ్ అడియేన్ శెయ్యుమ్ విణ్ణప్పమే"** అని అత్యంతనైచ్యంతో విజ్ఞాపనం చేయడాన్ని అనుసరిస్తూ, అంతకంటే నైచ్యం స్ఫురించేటట్లు వీరు ఇక్కడ **"ఇరుకైయుమ్ కూప్పి యిరైక్కుమ్ ఇవ్విణ్ణప్ప మొన్ఱు కేళాయ్"** అని అన్నారు.

19. తొణ్డరుకక్కుమ్ తుణైయడి వాళ్ళి నిన్ తూముఱువల్
కొణ్ట ముకమ్ వాళ్ళి వాళ్ళి వియాక్కియా ముత్తిరైక్కై
పణ్డిరునామముమ్ వాళ్ళి మణివడ ముప్పురినూల్
కొణ్ట శీర్ త్తూప్పుఱ్ఱులమణియే! వాళ్ళి నిన్ వడివే

మణి వడమ్ = తులసీనలినాక్షమాలికలను, ముప్పిరి నూల్ = మూడు పేటలను కల యజ్ఞోపవీతాన్ని, కొణ్ట = అలంకరించుకొని ఉండే, శీర్ = గొప్పతనాన్ని కల, తూప్పుల్ కులమ్ మణియే = తూప్పుల్ కులతిలకం అయిన దేశికస్వామీ!, తొణ్డర్ ఉకక్కుమ్ = భక్తులు అభినివేశాన్ని పొందే స్థానం అయిన, నిన్ = మీ, తుణై అడి = ఉభయపాదాలు, వాళ్ళి = ఎల్లప్పుడూ వర్ధిల్లాలి, తూ ముఱువల్ కొణ్డు = స్వచ్ఛమైన

మందహాసాన్ని కల, ముకమ్ = తిరుముఖమండలం, వాళ్ళి = వర్ధిల్లాలి వియాక్కియా ముత్తిరై కై = వ్యాఖ్యాన ముద్రతోకూడిన శ్రీహస్తం, వాళ్ళి = వర్ధిల్లాలి, వణ్ తిరు నామముమ్, వాళ్ళి అందమైన తిరుమణ్ కాప్పు వర్ధిల్లాలి, నిన్ వడివు వాళ్ళి = మీ దివ్యమంగళ విగ్రహం వర్ధిల్లాలి.

తులసీనలినాక్షమాలికలను, మూడు పేటలను కల యజ్ఞసూత్రాన్ని అలంకరించు కొని ఉండే, గొప్పతనాన్ని కల్గిన, తూప్పుల్ కులంలో తిలకంవంటి ఓ దేశికస్వామీ! భక్తులు అభిలషించే స్థానం అయిన మీ శ్రీపాదాలు రెండూ వర్ధిల్లాలి. స్వచ్ఛమైన మందహాసాన్ని కల మీ తిరుముఖమండలం వర్ధిల్లాలి. వ్యాఖ్యానముద్రతో కూడిన మీ శ్రీహస్తం వర్ధిల్లాలి. అందమైన ఊర్ధ్వపుండ్రం వర్ధిల్లాలి. మీ దివ్యమంగళరూపం వర్ధిల్లాలి.

"ఆశారియన్ శిచ్చన్ ఆరుయిరై ప్పేణుమవన్ తేశారుమ్ శిచ్చన్ అవన్ శీర్ వడివై ఆశైయుడన్ నోక్కు మవన్" (ఆచార్యులు శిష్యుని మహనీయమైన ఆత్మను ఆదరించాలి. తేజస్సు నిండిన శిష్యుడు ఆ ఆచార్యుని దివ్యమంగళ విగ్రహాన్ని ఆదరంగా కాపాడాలి.) అని అంటూ ఉపదేశరత్తినమాలై ప్రబంధంలో అనుగ్రహింపబడ్డ రీతిలో ఆచార్యుడు శిష్యుని ఆత్మోజ్జీవనంలో దృష్టిని కల్గి ఉంటాడని శాస్త్రార్థం కనుక, ఆచార్యశిఖామణి అయిన దేశికుల దివ్యమంగళవిగ్రహానికి మంగళాన్ని ఆశాసిస్తూ ప్రబంధ పరిసమాప్తిని ప్రబంధకర్త చేస్తున్నారు.

"తొణ్డరుకక్కుమ్" అనే విశేషణం ఒక్కొక్క దివ్యావయవంలోను (పాదద్వంద్వం, మందహాసం, తిరుముఖం, శ్రీహస్తం, ఊర్ధ్వపుండ్రం, దివ్యమంగళవిగ్రహం– అనే వీటిలో) అన్వయించేటట్లుగా ప్రయోగింపబడింది. **"తుణై యడి"**– ఒక శ్రీపాదానికి ఇంకొక శ్రీపాదం సాటి వస్తుందే తప్ప, ఇంకొకటి ఉపమానంగా చెబితే సహించని శ్రీపాదాలని భావం. పరస్పరసౌసాదృశ్యాన్ని, దీనివల్ల స్ఫురించే అందాన్నికల శ్రీపాదాలు– అని కూడా చెప్పవచ్చు.

"వియాక్కియా ముత్తిరక్కై" "ఉద్గృహ్ణతీ ముపనిషత్సు నిగూఢ మర్థమ్.... ఉన్నిద్రపద్మసుభగా ముపదేశముద్రామ్" అనే యతిరాజసప్తతిలోని సూక్తి భావ్యం. **"తిరునామమ్"** శ్రీ వైష్ణవులు అందరూ అలంకరించుకొనే ఊర్ధ్వపుండ్రం. కేశవాది ద్వాదశనామాలను ఉచ్చరిస్తూ ఆయా స్థానాలలో అలంకరించు కొనబడతాయి కనుక ఊర్ధ్వపుండ్రాలు సంప్రదాయంలో తిరునామాలనే పేరుతో వ్యవహరించబడుతున్నాయి. **"వణ్"** అనే విశేషపదంద్వారా స్థాన, లక్షణాలలోని వాటి పొందిక సూచింపబడింది.

20. వడివழகు ఆర్న్ద వణ్ తూప్పుల్ వళ్ళల్ మెన్ మలరడిమేల్
అడియవరోద అన్దాది యిరుపదు మాయ్న్దురైత్తేన్
తిడముడనీతై త్తినన్తోఱు మాదరిత్తోదు మన్బర్
ముడియిడై నేర్ పదు న్తూప్పులమ్మాన్ పదమామలరే

వడివు అழகు ఆర్న్ద = దేహసౌందర్యం నిండినవారు, వణ్ = విలక్షణం అయిన, తూప్పుల్ = తూప్పుల్ గ్రామంలో అవతరించిన, వళ్ళల్ = ఉదారులు అయిన దేశికుల, మెల్ = సుకుమారం అయిన, మలర్ అడి మేల్ = శ్రీపాదాల విషయంలో, అన్దాది ఇరు పదుమ్ = అన్దాది ప్రక్రియలో అమరిన ఈ ఇరవై పాశురాలను, అడియవర్ ఓద = భక్తులు అనుసంధించి ఉజ్జీవించేటట్లు, ఆయ్న్దు = పరిశీలించి, ఉరైత్తేన్ = చెప్పాను, ఈతై = ఈ బంధాన్ని, తిడమ్ ఉడన్ = దృఢం అయిన విశ్వాసంతో, ఆదరిత్తు = ఆదరించి, తినమ్ తోఱుమ్ = ప్రతిదినం, ఓదుమ్ = అనుసంధించగల, అన్బర్ = భక్తుల, ముడి ఇడై = శిరస్సుపై, తూప్పుల్ అమ్మాన్ = తూప్పుల్ స్వామి అయిన దేశికుల, పదమ్ మా మలర్ = శ్రీపాదాలు అనే గొప్ప పుష్పాలు, నేర్పదుమ్ = నిలచి ఉంటాయి.

దివ్యమంగళవిగ్రహసౌందర్యాన్ని నిండుగా కలవారు, ఉదారమైన తూప్పుల్ గ్రామంలో అవతరించిన మహోదారులు అయిన శ్రీవేదాంతదేశికుల సుకుమారాలైన శ్రీ చరణాల విషయంలో అన్దాదిప్రక్రియలో కూర్పబడ్డ ఇరవై పాశురాలను దాసులు (భక్తులు) అనుసంధించి, తరించేటట్లుగా పరిశీలించి చెప్పాను. ఈ కృతిని దృఢమైన విశ్వాసంతో ఆదరించి, ప్రతిదినం అనుసంధించగల భక్తుల శిరస్సుపై తూప్పుల్ స్వామి అయిన శ్రీదేశికుల శ్రీ చరణాలనే గొప్ప పుష్పాలు నిలచి ఉంటాయి.

ఈ ప్రబంధాన్ని అనుసంధించేవారికి కలిగే ఫలాన్నిగూర్చి పల్కుతూ ప్రబంధ నిగమనం చేసే పాశురం ఇది. దేశికభక్తులకు నిత్యానుసంధేయం అయేటట్లుగా ఈ ఇరవై పాశురాలను దేశికుల శ్రీచరణాలపై పలికాను. దేశికులపట్ల ఎంత ఆదరం ఉన్నదో అంత ఆదరంతో ఈ ప్రబంధాన్ని నిత్యం అనుసంధిస్తూ ఆదరించేవారికి కలిగే ఫలం వేఱు ఏమని చెప్పాలి. దేశికుల దివ్యచరణార విందాలు **"ఎన్ శెన్నిక్కు మలర్న్ద పూవే"** అనే రీతిలో శిరస్సుకు అలంకారంగా ఉండే పూచిన పూలు అవుతాయి. ఇదే దేశికుల భక్తులు కోరే, కోరదగిన పరమపురుషార్థం కనుక, ఇదే గొప్ప ఫలంగా, ప్రబంధపఠన ప్రయోజనంగా పల్కుతూ ప్రబంధపరిసమాప్తి చేయబడింది.

"అన్దాది ఇరుపదుమ్"– ఈ ప్రబంధానికి ప్రతిపాద్యాలైన శ్రీదేశికుల కల్యాణ గుణాలను వర్ణించాలంటే వేలాది పాశురాలు కావలసి ఉండగా, వక్తలు **"నిశ్శేష మంబరతలమ్ యది పత్రికా స్యాత్"** అనే రీతిలో వేయి, పదివేలు, లక్షల సంఖ్యలో ఉండవలసి ఉండగా, ఈ విధంగా కేవలం ఇరవై పాశురాలతో మాత్రమే ముగించడానికి ఏమి కారణం? ఎందుకోసం? అని అంటే, దీనిని అనుసరించే మనవంటి వారి గ్రహణధారణ శక్తిలోని పరిమితిని దృష్టిలో ఉంచుకొని ఏతావన్మాత్రంగా రచింప బడింది. అందువల్లనే కదా **"అడియవర్ ఓద"** అని ప్రయోగింపబడింది. అంతే తప్ప, వక్తృప్రతిభావ్యుత్పత్తులలో కొఱతగాని, ప్రతిపాద్యవిషయంలో పరిమితి ఉండడం కాని హేతువులు కావు.

"వెణ్కుడై నిழలిల్కీழ్ విరినీర్ ఉలకాణ్డు" అని రీతిలో నశ్వరాలైన ఫలాలను గూర్చి పల్కే మిగిలిన ప్రబంధాలవలే కాకుండా, **"ముడియిడైనేర్ పదుమ్ తూప్పులమ్మాన్ పాదమలరే"** అని అంటూ ఆచార్యోత్తముల శ్రీచరణసంబంధం కంటే గొప్ప ఫలం లేదని తెలిపి ఈ ప్రబంధాన్ని నిగమించిన అందం గమనించదగినది – అని వ్యాఖ్యానాంతరం.

కుమారవరదార్యోక్తం దేశికాంతాదిసత్కృతిమ్ ।
వ్యాచక్రే శింగరార్యాఖ్యః ప్రేరణాత్ సుహృదాం సతామ్ ॥
ఆచార్య వరివస్యేయం శ్రీదేశికపదాబ్జయోః ।
అర్పితాశింగరార్యేణ తస్ముదే భక్తిపూర్వకమ్ ॥